
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

23-5-80
90 పైసలు




"ఈగిల్ గార్డ్సోం గురించి వేరే చెప్పాలా ?"




"ఇది అన్ని వేళల్లోనూ
మీ సేవకు సిద్ధం..."

ప్రొద్దున్న, మధ్యాహ్నం, రాత్రి.



"ఇది సదుపాయమైనది..."

దుమ్మును ఏమాత్రం లోనికి పోనివ్వదు...24 గంటలకు పైగా
వేడిని ఏమాత్రం బయటికి రానివ్వదు.



CASE-112-244-TEL

"మరేమిటనుకున్నారు,
ఇది ఈగిల్ వాక్యూమ్ ఫ్లాస్క్."

ఈగిల్ శ్రేణిలో 123 వేర్వేరు నమూనాలు.


గొప్ప జతగా
భారతదేశపు ఏకైక దుర్గంధనాశక
సబ్బు మరియు టాల్క్
దుర్గంధంనుండి రెండురకాలుగా రక్షణకు
సరైన జోడీ...సింథాల్ సబ్బుతో
స్నానం, ఆపైన సింథాల్
టాల్క్ చల్లుకోవడం ..మీరు 'ఎంతో,
మరెంతో తాజాదనంతో హాయిగా
మురిసిపోయేందుకు.
గోద్రెజ్ వారి సింథాల్
Interpub/CTS/I/80
CINTHOL
DEODORANT LUXURY TOILET POWDER
BY Godrej
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 23-5-'80
రౌద్రినామ సం. అధిక జ్యేష్ఠ శు. నవమి
సంపుటము 73 : సంచిక 39

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రూ. 49-40
ఆరు మాసాల చందా రూ. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం: అల్లరిపిల్ల బొమ్మ
నటి సీమ
ఎస్. ఆర్.

ఉత్తరాలు

కథలు

ఎన్. టీ. ఆర్., జయప్రద ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక చాలా బాగుంది. ప్రేమించు పిల్లలవంతా కథ నవ్వెంతగానో ఆకట్టుకుంది. ద్వారపుకొండలు కథ ఫరవాలేదు. కార్టూన్స్ ఈ వారం చాలా నవ్వించాయి. ముఖ్యంగా సుధ గౌతమ్ గారి సీరియల్ కాంచనగంగ వెరీ ఇంటరెస్టింగ్. ఇంకా ముందు ముందు ఏం జరుగుతుందో అని వచ్చే వారం పత్రికకై ఎదురు చూస్తున్నాను.

ముత్యాల శ్రీరాములు [ఏలూరు]

*

ఈ వారం ప్రచురించిన కథలలో, అత్తా ఒకింటి కోడలే, ప్రేమించు పిల్లలవంతా, అరుగు ప్రయాణం, చాలా బాగున్నాయి. కాంచనగంగ, స్వయంవరం సీరియల్స్ ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. ఈ వారం ఫలాక్నుమా డైరీలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రెండు గొప్ప సంఘటనలు తెలియజేశారు.

అబ్దుల్ సుభాని, జానీమహమ్మదుకరీమ్ బాషా [ఖమ్మం]

వ్యాసాలు

ఫాల్కే 110 వ జయంతి, ఫ్లాష్‌బాక్, ఫలాక్నుమా డైరీ సిటీలో ముందు [illegible] 5 నిముషాలు ఆలోచించేలా చేశాయి.

ఎస్. ఇందుమతి [illegible]

"కదలికలు"

2.5.80 నాటి ఆంధ్రపత్రికలో ఉత్తరాలు శీర్షికలు అనే [illegible] కె. సత్యనారాయణ గారు [illegible] ... సంప్రదాయ [illegible] ... అని వ్రాశారు.

అసలు ద్వారపుకొండలు [illegible] సంయుక్త [illegible] [illegible] అలా వారి [illegible] [illegible] — వారికి [illegible]


ఇక ఆయన చెప్పిన [illegible] కదలికలు — ఆ ద్వార దర్శనం [illegible] వారం [illegible] చూడక పోవడం వల్ల,అది [illegible] [illegible] వేరుం [illegible] [illegible] [illegible] ఉత్తరం చదివిన [illegible] [illegible] [illegible] వ్రాస్తున్నాను.

[illegible] [illegible]

బొమ్మల భారతము

బొమ్మల మహాభారతం ఇదివరకు [illegible] బాగుంటుంది. సినిమా విశేషంలో కలర్ స్టిల్స్ లేక పోవడం వెలితిగా ఉంది.

వల్లభనేని [illegible] [illegible]



సీరియల్

తాపవనగంగ

సత్యాగౌతమ్

ఆలోచనల్లోంచి, గతంలోంచీ తేరుకుంది అపర్ణ. ఎంత దీర్ఘంగా ఆలోచించింది. ఇదీ తన కథ!

గతాన్ని తలుచుకున్న ఆమె హృదయమేమీ బాధపడలేదు గాని మరికొన్ని ప్రశ్నల్ని తనలో రేపుతున్నాయి.

అపర్ణలో ఏవో ఆలోచనలు. తను శ్రీధర్‌కి ఎటువంటి కట్నమూ యివ్వలేదు. అతడి మాటల్నీ, చేతల్నీ పట్టి, అతడెంతో ఉన్నతమైన సంస్కారం కలవాడని భ్రమించింది. అది అబద్ధమైనాడు ఆ నిజాన్ని భరించలేకపోయింది. చిత్తస్థైర్యంతో, దృఢ సంకల్పంతో భవిష్యత్తును నిర్మించుకోవడానికి అతడి నుండి బంధం వదిలించుకుని బయటకు వచ్చింది.

తన భవిష్యత్తు పై మరిద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది మరి. తనలో అంత ఆత్మాగ్రహం ఉండికనుక, పట్టుదల దీక్ష ఉన్నాయి కనుక జీవితంలో ఒక్కొక్క మెట్టే పైకెక్కుతూ విజయాన్ని సాధించింది.

(గత సంచిక తరువాయి)

జీవితంలోని పరిస్థితులు తననోడించాలని చూసి, అవే తన ముందు చిత్తుగా ఓడిపోయాయి. తనలోని ఇలాంటి విప్లవాత్మకమైన భావాలు ఈనాటి సంఘానికీ, ఆ సంఘపు కట్టుబాటుకూ నచ్చకపోవచ్చు. పురుషుడు తోడులేని జీవితం నిరర్థకమనీ, భర్తతోపాటే స్త్రీకి ముక్తి అనీ, భర్తే దేవుడు, అతణ్ణి వదిలేసిన స్త్రీకి సంఘంలో గౌరవం లేదనే సంకుచిత భావాలకి స్త్రీలు భయపడి, లొంగిపోయి ఆత్మవంచన చేసుకుని బానిసలుగా మారకూడదు. ఒక స్త్రీ తానై భర్తను వదలి వెళ్ళిందంటే ఆ స్త్రీపైనే నేరాన్నంతా రుద్దకుండా, అలా జరగడానికి ఆ పురుషుడు కూడా ఎంతవరకు కారకుడు అని ఆలోచించే స్థితికి ఈనాటి సంఘాన్నిచేరుకొనేలా చేయాలి. ఒట్టి మాటల్తో స్త్రీ పురుష సమానత్వాన్ని చాటుతున్న ఈ సంఘం మారేలా చేయాలి.

కాని అదెంతవరకూ సాధ్యం?

తగు చదువు కొంది. ఉద్యోగం చేస్తున్నది కనుక భవిష్యత్తు పై విశ్వాసంతో బయటికి రాగలిగింది. సంఘాన్ని వాన్ని బూజు పట్టిన ఆచారాలనూ అభిప్రాయాలనూ ధైర్యంగా ఎదిరించగలిగింది. ఎతే దేశంలో భర్తల నుండి ఎన్నో సమస్యల నెదుర్కొంటున్న వేలకొలది స్త్రీలకు ఈ అవకాశాలున్నాయా?

గఢంగా నిట్టూర్చింది అపర్ణ. ఒక సమస్యను పరిష్కరించాలంటే దానికి ముడిపడి మరి గెండు సమస్యలు పుట్టుకొస్తున్నాయి. స్త్రీ జనోద్ధరణ జరగాలంటే, ఆమెకు చదువూ, ఉద్యోగావకాశమూ తప్పకుండా ఉండాలి. ప్రతి స్త్రీ అని సమకూరాలంటే, దేశపు ఆర్థిక వ్యవస్థే మారాలి ఉంటుంది. పేదా గొప్ప అనేది లేకుండా దేశాన్ని లెవెల్ చేయాల్సి ఉంటుంది.

*　　*　　*

ఇది జరిగి చాలారోజులే గడచిపోయాయి. అపర్ణ క్రమక్రమంగా మరచిపోయింది. పూర్తిగనే మరచిపోయిందీ ఆ ఘటనను. మళ్ళీ జీవితంలోని 'రొటీన్' ప్రారంభమయ్యింది.

హాస్పిటల్‌కి రావడం. పోవడం సమయం దొరికితే, నీలిమతో, దీనతో కబుర్లాడేది. ఆరోజు తర్వాత, అపర్ణ మరే సీరియస్ టాపిక్కూ వారితో చర్చించలేదు చర్చించే అవకాశమూ దొరకలేదు.

ఇంటో ఉన్నంతసేపూ రమా, రవీ, బాబులతో కాలం తెలియకుండగనే గడచిపోతుంది. వారితో కబుర్లూ, షికార్లూ, పిక్నిక్‌లూ వీటికే సమయం చాలడంలేదు. సమయం దొరికినా గతాన్ని త్రవ్వుకుంటూ కాలాన్ని వృధాగా తను పాడుచెయ్యలేదు

'యస్టర్‌డే ఈజ్ ఎ క్యాన్సిల్డ్ చెక్' దాన్ని గురించి చింతించి ప్రయోజనంలేదు.

*　　*　　*

ఆరోజు ఆదివారం. ఉదయం మాత్రమే హాస్పిటల్‌కి వెళ్ళి రౌండ్ ముగించుకుని వస్తుంది తను.

అపర్ణ తలంటు పోసుకుని ఫ్యాన్‌గాలికి తలారబెట్టుకుంటూ ఉంది. రౌండ్స్ ముగించుకు వచ్చింది కనుక, ఇక మర్నాటి దాకా తనకేం పని ఉండదు. సాధారణంగా సాయంత్రం బాబుతోటీ, రవితోటీ రమ

జరిగిన కథ - 7: 'గులాబీకి ముళ్లుందు కుంటాయి' అన్న సమస్యను డాక్టర్ నీలిమ, సిస్టర్స్ దీనా, షాతిమాలతో అపర్ణ చర్చిస్తూండగా, అబార్షన్ అయిన ఒకామెను ఆమె తల్లి అక్కడకు తీసుకువస్తుంది. కట్నం బాకీపడ్డ కారణంగా ఆమె భర్త తంతే ఈ విధంగా జరిగిందని చెబుతుంది. ఆమెను ఆపరేషన్ చేసి కాపాడిన అపర్ణ ఆలోచనలు గతంలోకి పరుగెడుతాయి. తాలూకా గుమాస్తా పరంధామయ్య, విశాలాక్షిలకు అపర్ణ, రవి, రజని సంతానం. అన్నింటిలోను ముందుండే అపర్ణను ఉన్నపాటిం అమ్మాయ్ డిసన్‌లో చేర్పిస్తాడు పరంధామయ్య. అనుకోని విధంగా పరిచయమైన డాక్టర్ శ్రీధర్, అపర్ణ మనస్సులో చోటు చేసుకుంటాడు. అపర్ణ ఆశయాలను, బాధ్యతలను స్వీకరించి, పెండ్లి చేసుకొంటానని ఆమెతో చెప్తాడు శ్రీధర్. శ్రీధర్, అపర్ణల పెళ్ళి అయిన అనంతరం పరంధామయ్య మరణిస్తాడు. ఆ తరువాత శ్రీధర్‌లో వచ్చిన మార్పును చూసి సహించలేక పోతుంది అపర్ణ. శ్రీధర్‌తో తెగతెంపులు చేసుకొని, తన వాళ్ళని తీసుకొని వెళిపోయిన అపర్ణ మీరా సహాయంతో 'పెద్ద సర్జన్' అవుతుంది. ఆమెకు కొడుకు పుడతాడు. తన ఆదర్శాలకు అనుగుణంగా, కానీ కట్నం తీసుకోకుండా రంగనాథం గారమ్మాయి రమతో రవి పెళ్ళి జరిపిస్తుంది అపర్ణ. ఏ ఆదర్శానికి అనుగుణంగా తన తమ్ముడి పెళ్ళి చేసిందో, అదే ఆదర్శంతో చెల్లెలు రజనికి పైసా కట్నం ఇవ్వకుండా వేణుతో పెళ్ళి జరిపిస్తుంది డా. అపర్ణ.

తోటకో షికారుకో, సినిమాకో వెళ్తుంది తను.

బాబు తన గదిలో ఏదో కథల పుస్తకం చదువుకుంటున్నాడు. రమ వంట పనిలో బిజీగా వుంది. రమ వచ్చి పిల్చింది. వంట చెయ్యడానికి 'అయ్యర్' ఉన్నా, సగం వంట తనే చేస్తుంది. ఎంత చెప్పినా వినదు.

రవి హాల్లో ఏదో ముఖ్యమైన ఆఫీస్ కాగితాలు చూసుకుంటున్నాడు. ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమైంది. ఎక్కడో వర్షం పడుతున్నట్టు, సూచనగా చల్లగాలి వీస్తోంది. చూస్తుండగానే క్షణాలమీద టప టప చినుకులు పడుతున్నాయి.

జుట్టు ముడి వేసుకుని వరండా చివర్కి వచ్చి నిలబడింది. భూమ్మీద పడ్డ చినుకలకి, మట్టి వాసన వేస్తోంది. అలా వర్షం పడ్డప్పటి మట్టి వాసన తనకు చాలా ఇష్టం. అలా పడుతున్న వాన విసురుకి కొమ్మలు వంగిపోతున్నాయి. తోటలో విరబూసిన గులాబీలూ, డేలియాలూ, తలలూపుతున్నాయ్. మల్లెలూ, బొండు మల్లెలూ బలవంతాన విచ్చుకుంటున్నాయ్ ఎండిన పూలు నేలరాలి, నీటితో పాటు ప్రవహించి, మట్టిలో పూడ్చుకుపోతున్నాయ్.

అంతవరకూ వేడెక్కిపోతున్న ప్రకృతి చల్లబడింది. క్రోటన్సూ, మిగతా చెట్ల ఆకులూ, వర్షపు నీటితో స్నానాలు చేసుకుని, పచ్చగా, రంగు రంగుల్తో కళకళలాడుతూ తాజాగా కనబడుతున్నాయ్

అలా చూస్తూ కూర్చున్న అపర్ణకి మనసుకు హాయనిపించింది. అలాగే వరండాలో ఈజీ చైర్లో కూర్చుని ఆలోచనల్లో మునిగిపోయింది.

నిశ్శబ్దాన్నీ, ఆమె మౌనాన్నీ భంగపరుస్తూ గణ గణ మంటూ మ్రోగింది ఫోన్.

ప్రక్కనే కూర్చుని పని చేసుకుంటున్న రవి ఎడమచేత్తో ఫోన్ అందుకున్నాడు.

అక్కా...నీకే...అంటున్న రవి మాటలు విని మెల్లగా వచ్చి ఫోన్ అందుకుంది.

సిస్టర్ దీనా మాట్లాడుతోంది.

"హలో దీనా...ఏమిటే విశేషం ?"

"డాక్టర్...ఎమర్జెన్సీ. అడ్మిట్ చేసుకోమన్నారా."

క్షణం ఏమీ జవాబివ్వకుండా ఉండిపోయింది అపర్ణ.

"డాక్టర్.. వస్తుంటారా..."దీన కంఠం.

"పేషెంట్ కేసేమిటి? కండిషన్ ఎలా ఉందంటావు ?"

"ప్రమాదంగానే ఉంది డాక్టర్. గర్భాశయం రప్చర్ అయ్యుండవచ్చు ననిపిస్తోంది ... అడ్మిట్ చేసుకుంటే, ఇమీడియెట్‌గా క్షణాలమీద ఆపరేషన్ చెయ్యాల్సివుంటుంది. కాదంటే...ఆపేషెంట్‌ని మరో హాస్పిటల్‌కి తీసుకుపోయేంతలో ప్రాణాలేపోతే..."

నో...నో ఎలా కాదంటుంది తను ?

తన ఒకరోజు విశ్రాంతి కోసం, ఒక నిండు ప్రాణాన్ని బలి ఇవ్వలేదు తను.

సాటి స్త్రీగా అది న్యాయమూ కాదు. డాక్టరుగా అది తన ధర్మమూ కాదు.

"నో... నో... సిస్టర్... అడ్మిట్ చేసుకుందాం... ఓ. టి. రెడీగా ఉందా... లేకుంటే క్షణాల్లో రెడీ కావాలి. డాక్టర్ నీలిమకి ఫోన్ చెయ్యి. నేను అయిదు నిముషాల్లో వస్తున్నాను."



కాంచనగంగ

ఫోన్ క్రింద పెట్టేసి, జడ మాత్రం అల్లుకుని, డ్రయివర్ లేకపోగా తనే డ్రైవ్ చేసుకు వెళ్ళిపోయింది.

'ఈవిడ జీవితం ఇంతే' అనుకున్నాడు రవి.

వెళుతున్న వదినని వెనక్కి పిలవలేక పోయింది రమ. భర్తన్నూ, సుజన్‌నూ భోజనాలకి పిలిచింది. 'అమ్మ రానీ ఆంటీ' అన్నాడు రవి కూడా 'అక్కయ్య రానీయ్ ఆదివారం నాడు కూడా అందరూ కలిసి భోంచెయ్యకపోతే ఎలా ?' అంటూ తిరిగి పేపర్లవైపు దృష్టి మరల్చాడు

*　　*　　*

అపర్ణ హాస్పిటల్ చేరేలోగా, అక్కడ యింకో పెద్ద ఖరీదైన కారు ఆగివుంది. కారు షెడ్‌లో పార్కుచేసి వర్షంలో తడుస్తూనే లోపలికి పరిగెట్టింది.

సిస్టర్ దీనా, ఫాతిమా రెడీగ ఉన్నారు. డాక్టర్ నీలిమ, ఓ టీ లో పేషెంట్ పల్సూ, బి. పి. అటెండ్ అయి, అనెస్తీషియా చూసుకుంటోంది.

అపర్ణను చూడగానే, సిస్టర్ దీనా గ్లోవ్స్ కోటుతో ఎదురొచ్చింది.

డాక్టర్ నీలిమ బ్రీఫ్‌గా కండీషన్ ఎక్స్‌ప్లెయిన్ చేసింది.

ఆపరేషన్ టేబిల్ పైనున్న పేషెంట్ వైపు చూసింది అపర్ణ.

మహా అయితే రెండేళ్ళుండవచ్చేమో, అందంగా ఉంది. లక్షణాలు చూస్తుంటే కలవారి యింటి ఆడబడుచులాగే ఉంది ఒంటి మీద స్పృహలేదు. సిస్టర్ దీనా చెప్పినట్టు యూటెరస్ రప్చర్ అయినట్టులేదు గ్లోవ్స్ తొడుక్కుని పి. వి. చేసింది. రక్తం ప్రవహిస్తోంది. ఇక తను ఆలస్యం చేసేందుకు వీల్లేదు.

"సిస్టర్ దీనా, ఇది ఎన్నో డెలివరీ... కనుక్కున్నావా?"

సిస్టర్ దీనా, వరండాలో కూర్చున్న, ఆమె తల్లి కాబోలు ఆమె వద్దకు పర్టిక్యులర్స్ కనుక్కోవడానికి బయలుదేరింది.

"డాక్టర్ నీలిమా. బ్లడ్ గ్రూప్ తీసి మన లాబ్‌లో ఆ గ్రూపు అవైలబిలిటీ ఉందో లేదో కనుక్కో లేకుంటే నువ్వో, పది నిముషాల్లో బ్లడ్ బాంక్‌కి వెళ్ళి తీసుకురా."

నీలిమ తన ఆత్రానికి, అవివేకానికీ సిగ్గు పడింది.

ఆపరేషన్ కేసనీ, బ్లడ్ కావాల్సి ఉంటుందనీ తెలిసీ, బ్లడ్ గ్రూపు తీయ లేదు తను. గబగబా సిరింజి తీసుకుని, పేషెంట్ బ్లడ్ తీసుకుని 'లాబ్' వైపు పరిగెత్తింది. అపర్ణ రక్తస్రావం ఆగడానికి యింజెక్షన్లు యిచ్చి, నీలిమకోసం బయటికి వచ్చింది.

బయట బెంచీమీద ఆ అమ్మాయి తల్లి కూర్చుని ఉంది. సిస్టర్ దీనా కేస్ షీట్‌లో రాసుకోడానికి వివరాలు అడుగుతోంది ఆమెను వర్షం ఇసురు వరండాలోకి వచ్చి పడుతోంది అప్పుడప్పుడూ.

"పేషెంట్ పేరు ? కవిత, భర్త పేరు ? శ్రీధరరావు ఊరు బెలంపల్లి..." పెద్ద జల్లొకటి అపర్ణ ముఖంపై బలంగా కొట్టింది. దూరంగా ఎక్కడో పిడుగు పడింది. ముందుకు వెళుతున్న అపర్ణ తక్కున బేకులు పడ్డట్టు ఆగిపోయింది,

"ఉద్యోగం ?"

"అమ్మాయి ఉద్యోగం చెయ్యడంలేదు."

సిస్టర్ దీనాకి చిరాకేసింది. తను యిదంతా మొదటే చేసి ఉండాలి ఈ రోజెందుకు తను యింత ఫూలిష్ బిహేవ్ చేసింది. డాక్టర్ ఏమనుకుంటుందో... ఆమె దృష్టిలో తను చాలా పర్ఫెక్ట్ నర్స్...

దీనా సిగ్గుపడింది తన పొరబాటుకు.

"అమ్మాయిది కాదండీ, ఆమె భర్తది."

"ఆర్థోపెడిక్ సర్జన్."

అలాగే నిలబడ్డ అపర్ణ ఆమె వైపు తిరిగి చూసింది.

యాభై ఏళ్ళుంటాయి. శ్రీమంతురాలని ఆమె ధరించిన నగలు చూస్తే చెప్పొచ్చు. ఖరీదైన చీర కట్టింది.

"ఎన్నో కాన్పు ?"

"మొదటిదే సిస్టర్."

"అమ్మాయికి పెళ్ళై ఎన్నేళ్ళయింది?"

"ఎనిమిదేళ్ళు !"

సిస్టర్ దీనా నిలబడిపోయిన డాక్టర్ వద్దకు పరిగెత్తి వచ్చింది.


"ప్లీజ్ మీ డాక్టర్, మ్యారీడ్ లైఫ్ ఎయిట్ యియర్స్."

అపర్ణకివేమి వినిపించడంలేదు. వర్షపు హోరు తప్ప.

ఆమె పక్కనే కూర్చున్న మరో పేషెంటు బంధువుతో ఏడుస్తూ ఏదో చెబుతోంది.

"మా అమ్మాయికి యిలా ఔతుందని అనుకోలేదమ్మా! దానికి తగ్గట్టు మావారూ ఊళ్ళో లేరు. అల్లుడు కూడా అమెరికా వెళ్ళి నాలుగు నెలలయింది." ఆమె కంఠం వణుకుతోంది.

"అంతా మా ఖర్మ యింత ఐశ్వర్యం ఉండీ, రెండో పెళ్ళి వాడికివ్వడమేమిటని



మీకు పంటి నొప్పి రావడం, అప్పుడు మీ బామ్మ
లవంగ నూనె వాడి నయం చేయడం గుర్తుందా?
ఈనాడు కూడా మీ దంత వైద్యులు వాడేది దాన్నే!


ఇదిగో కొత్త ప్రామిస్

అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్‌పేస్ట్



లవంగ నూనెతో కూడిన కొత్త ప్రామిస్ ఏం చేస్తుందో చూడండి:

౧.
దంత క్షయం నుండి
రక్షణకు
తోడ్పడుతుంది.



౨.
నోటిని తాజాగా
రూపొందించి
దుర్వాసనను
అరికడుతుంది.



ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళు, తాజా శ్వాస-
అదే మరి ప్రామిస్ వాగ్దానం.

3 బలసిరా

CHAITRA-BLS-309 TEL

కాంచనగంగ

పోనీవా చివరిదన్నా అయినా," చీరచెంగుతో కళ్లు తుడుచుకుంటోంది.

"అంతా మా ఖర్మ. యిచ్చినా, ఎనిమిదేళ్ళుగా పిల్లలు కలుగలేదు. ఇప్పుడేదో దేవుడు కళ్ళు తెరిచాడనుకుంటే... యిలా అయ్యింది..." ఆమె గట్టిగానే ఏడవడం ప్రారంభించింది.

ఫాతిమా ఓదార్చి ఊరుకోబెడుతోందామెను.

గదిలోకివచ్చిన అపర్ణ అలాగే కూర్చుండి పోయింది. ఆమెలో ఏవేవో ఆలోచనలు అలగాపులగం ఔతున్నాయి.

కవిత ఎవరు? శ్రీధర్ జీవితంలో తన స్థానాన్ని పంచుకున్న మరో స్త్రీ. ఇప్పుడు ఆపరేషన్ చేయాలి ఆమెను బ్రతికించాలి. కాని ఎందుకని చేయాలి? శ్రీధర్ తన జీవితాన్నేం చేశాడు? 'ప్రేమ' పేరిట నాటకం ఆడి తనని వంచించాడు. తన వ్యక్తిత్వంపైనే దెబ్బ తీశాడు. తనను బ్రతికి చచ్చినదాన్ని చేశాడు.

కేవలం తన సంపాదన మీద ఆశతో, అధికారంతో, తన చెల్లి, తమ్ముడి జీవితం నాశనం చేయజూశాడు. అటువంటి వాడి భార్య నెందుకు బ్రతికించాలి?

ఆకాశం పెద్దగా ఉరిమింది. ఆమెలో ఏదో సంచలనం చెలరేగుతోంది అంతరంతరాళాల్లో ఏదో తుఫాను చెలరేగుతోంది. మనసులో ఏదో సంఘర్షణ. ఆమెను ఏదో బలహీనత ఆవరిస్తోంది.

'నో... ఈ ఆపరేషన్ నేను చేయను. చెయ్యలేను.' కుర్చీలోంచి దిగ్గున లేచింది అపర్ణ.

సిస్టర్ దీనతో చెప్పాలి, తనీ ఆపరేషన్ హేండిల్ చెయలేననీ .. గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుపొమ్మనీ.

అవును. శ్రీధర్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి తన కింతకంటే మంచి అవకాశం దొరకదు.

అడుగు ముందుకు వేసింది. ఓక్కసారిగా మెరుపు మెరిసింది కళ్ళు మిరుమిట్లు గొల్పేలా. ఎదురుగా ఫ్లారెన్స్ నైటింగేల్ ఫోటో... చేతిలో దీపం పట్టుకుని. క్రింద 'లేడీ విత్ ది ల్యాంప్' అనే అక్షరాలు.

అడుగు ముందుకు వెయ్యలేక పోయింది ఆమె.

నర్స్‌గా, నైటింగేల్ ఎంత మందికి ప్రాణభిక్ష పెట్టింది. చేతిలోని ఆ చిన్న దీపంతో ఎంతమంది జీవితాల్లో, మనస్సుల్లో, శాశ్వతమయిన వెలుగు నింపింది.

డాక్టరుగా ఈనాడు తనేం చేస్తోంది? ఒక సాటి స్త్రీ జీవితాన్ని చీకటితో నింప చూస్తోంది!! ఒక మాతృమూర్తి కడుపులో చిచ్చు రగుల్చ పూనుకుంటోంది. ఆమెలోని తల్లి మేల్కొంది కళ్లలో బాబు మెదిలాడు. బెంచీముందు కూర్చున్న ఆ స్త్రీ మూర్తి మెదిలింది. మాతృత్వానికి వయసుతో పని లేదు.

తనకు బాబు ఎంతో, ఆమెకి తన బిడ్డ అంతే! ఎవరిపైనో పగతీర్చుకోవడానికై మరెవరి ప్రాణాన్నో బలి చేయడం మానవ ధర్మం కాదు. డాక్టరుగా తన ధర్మం అంతకంటే కాదు. డాక్టరుగా తన ధర్మం, అది శత్రువైనా ప్రాణం తీయడం కాదు. ప్రాణం పోయడం. క్షణాల్లో తనెంత అవివేకం చేసేది. తన వ్యక్తిత్వానికే తీరని కళంకం తెచ్చుకునేది. అలా చేసినా కలకాలం పశ్చాత్తాపంతో కుళ్ళాల్సి వచ్చేది ... నెవర్ ...నెవర్ .. చల్లటిగాలి వీచింది ఆమెపైకి.

"డాక్టర్! గ్రూప్ ఓ లాబ్‌లో స్టాక్ ఉంది" అన్న నీలిమ మాటలతో ప్రపంచంలోకి వచ్చిపడ్డ అపర్ణ నైటింగేల్ ఫోటో వైపు ఓ క్షణం చూసి చకచకా ఓ. టి. వైపు నడిచింది.

తలెత్తి తనూ ఆ ఫోటో వంక చూసి, డాక్టర్ అపర్ణ అలాంటి ఎమర్జెన్సీలో నైటింగేల్ ఫోటో చూస్తూ ఎంగకు నిలబడవలసిందో అర్థంకాక, నాలుగడుగుల దూరంలో ఆమె ననుసరించింది.

ఆపరేషన్ చేస్తున్నంతసేపూ ఆమె భావాల్ని గట్టిగా కంట్రోల్ చేసింది.

ఆమె చేతులు చకచకా పని చేస్తున్నాయ్

నీలిమ అనీస్తీషియా చూస్తోంది.

సిస్టర్ దీనా, తనకంటే క్విక్‌గా అసిస్ట్ చేస్తోంది.


ఆపరేషన్ పూర్తికావడానికి గంట పట్టింది


ఎనిమిదోనెల పుంసవన్మ...


గర్ల్ బేబి స్టిల్ బార్న్. (కడుపులోనే చనిపోయింది) పాప బొద్దుగా, అందంగా ఉంది. అపర్ణ మనసుకి బాధనిపించింది. పుట్టని ఆ పసిపాప ఏం పాపం చేసిందని, ప్రపంచాన్ని కళ్ళు తెరిచైనా చూడక పోయింది? ఆ పాపపై ఆమెకి అసూయ కలుగలేదు. తనకేం కాకపోయినా తనబాబుకి చెల్లెలు. నర్సు చేతిలో నిర్జీవంగా పడి ఉన్న ఆ బేబిని చూసి మనసు చివుక్కుమంది.

ఆపరేషన్ ముగిసింది. మాస్క్, గ్లోవ్స్ తీసేసి, వాష్ చేసుకుంటోంది అపర్ణ.

నీలిమ ఆమెకు బెడ్ యిస్తోంది.







కాంచనగంగ

ఫాతిమా, ఇన్‌స్ట్రుమెంట్స్ వాష్ చేసి స్టెరిలైజర్‌లోకి వేస్తోంది.

"దీనా, బ్లడ్ తరువాత గ్లూకోస్ యివ్వాలి. పేషెంట్‌కి స్పృహ వచ్చేదాకా నువ్వే వాచ్ చేస్తూ వుండు. నీలిమా నువ్వేమీ రానక్కర్లేదు. దీనా, అవసరం అయితే, నాకు ఫోన్ చెయ్యి. నేను ఇంట్లోనే వుంటాను."

బయటికి వచ్చిన అపర్ణకి హాయినిపించింది. వర్షం వెలిసి చల్లగాలి వీస్తోంది. మబ్బులు చెదిరిపోయి, ఆకాశం కూడా నిర్మలంగా ఉంది తన మనసులాగే. ఆమెలో ఏదో సంతృప్తి. ఏదో చెప్పలేని ప్రశాంతత.

ముందుకు వెడుతున్న అపర్ణ చేతుల్ని 'ఆమె' వచ్చి గట్టిగా పట్టుకుంది.

"డాక్టర్... నా బిడ్డకేమీ అపాయం లేదుకదా..." ఆమె కంఠంలో ఆత్రం ధ్వనిస్తోంది.

"మీ అమ్మాయికేం ఫరవాలేదు. ప్రాణభయం మాత్రం ఏమీలేదు. గాభరాపడకండమ్మా."

అపర్ణనే చూస్తున్న ఆమె కళ్ళు రెండూ కృతజ్ఞతతో చెమర్చాయి.

"నేను రావడం, ఆపరేషన్ అటెండ్ కావడమే లేట యింది. అయినా మీఅమ్మాయి అదృష్టం...మీరు రావడంలో ఏ అరగంట లేటయి ఉన్నా ప్రమాదమే జరిగిపోయేది..."

భారత చలనచిత్ర నిర్మాతకు సోవియట్ బహుమతి

తజికిస్తాన్‌లో జరిగిన 13వ జాతీయ చలన చిత్రోత్సవాలలో భారతీయ చిత్ర నిర్మాత బాబూరావు పోద్దార్ సోవియట్ బహుమతిని గెలుచుకున్నారు. సోవియట్-భారత సంయుక్త చిత్రం 'అలీబాబా-40 దొంగలు' చిత్రానికిగాను సోవియట్ కళాకారుడు ఇమాన్యుయేవ్ కలతరోవ్‌తో కలిసి ఈయన ఈ బహుమతిని గెలుచుకున్నారు. న్యాయమూర్తులు, ప్రేక్షకులు సైతం ఈ చిత్రాన్ని బాగా ఇష్టపడ్డారు.

అపర్ణ 'ఓ డాక్టర్' లాగే మాట్లాడుతోంది దాపెతో.

అమాంతం ఆమె తన రెండు చేతులూ పట్టుకోవడంతో క్షణం దిక్కు తోచలేదు.

'మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేము డాక్టర్. నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టారు. దానికి జీవితాన్ని ప్రసాదించారు' అన్నదామె.

(ఇంకా వుంది)

వారఫలం

23-5-1980 శుక్రవారం మొదలు
29-5-1980 గురువారం వరకు

మేషం మీ రాశికి ఐదింట కుజ, గురు, శి, రాహు గ్రహాలు స్థితమైయున్నారు. సంతానాన్ని గూర్చిన ఆనందోత్సాహాలుండగలవు. విద్యార్థులక జయకాలం. క్రీడారంగంలో మంచి అవకాశాలుం టాయి. ఉద్యోగాభివృద్ధి, ఆదాయం, వ్యాపార లాభం, ద్రవ్యాదాయం కలదు. స్త్రీలకు అన్ని రంగాలలో అభివృద్ధిగలదు.

వృషభం మీ ప్రయత్నాలు ఫలవంతం. ఆనందోత్సాహాలుండగలవు. అనుకున్న కార్యక్రమాలు నిర్విఘ్నంగా నెరవేరగలవు. ఆలోచించి మరీ చేసే ప్రయత్నాలు వ్యాపార రంగంలో అనుకూల ఫలితాల నివ్వగలవు. స్త్రీలకు : కళారంగ ఖ్యాతి, సుఖ శాంతులు గృహ కార్యక్రమాలలో అనుకూలత సంభవం.

మిధునం ఆరోగ్యం బాగుంటుంది. కాని మాన శికంగా ఏదో ఆలోచనతో సతమతం కాగలరు. బంధు దర్శనం, మిత్ర గోష్ఠి యీ వారం మీకు అను కూల ఫలాలనివ్వగలవు. ఆదాయానికి లోటు రాదు. వ్యాపారానుకూలతకు యిబ్బంది లేదు. అధికారుల మూలాన యిబ్బందులు రాలగవేమో! గృహం కొనే ప్రయత్నం చేయగలరు. స్త్రీలకు : గృహ కార్య భారం, శుభ కార్యాలోచనలుండగలవు.

కర్కాటకం : నాల్గు విధాలా మీకు ఆదాయ మున్నది. దూర మిత్రుల ద్వారా అనేక విషయాలు, వ్యాపారస్థులైన మీరు తెలిసికోగలరు. ఉద్యోగంలో 'ప్రమోషన్' చాలా మంది ఆశింపదగిన కాలం. ఆదాయంలో అభివృద్ధి సూచింపబడె వారం. కృషి చేయండి. కళా రంగంలో మీరుచేసే ప్రయత్నాలు ఫలింపనున్నవి. వ్యవసాయరంగాన మార్పులు చేయ నున్నారు. స్త్రీలకు దిగ్విజయమైన వారం.

సింహం ఆరోగ్య లోపం కనిపిస్తుంది. ఉష్ణాధిక్యత వలన శరీర రుగ్మత కనిపిస్తుంది. ఉద్రేక వాతావరణ సూచనగలదు. ఆహార విహారాదు లలో, మిత్రులలో సంభాషించే సమయాన జాగ్రత్త వహించడం ఎంతైనా మేలు. భారీ వ్యాపారం చేసే వారు జాగ్రత్త వహించడం ఎంతైనా మేలు. స్త్రీలకు: కళారంగ ఖ్యాతి అతిశయించడం, వ్యాపారానికి సంబం ధించిన వారైతే, అధిక లాభార్జన, ఉద్యోగంలో ఉత్తమ ఫల ప్రాప్తికి అనుకూల వారం.

కన్య : మీ రాశికి నాల్గు గ్రహాలు వ్యయంలో ఉండటం చేతనే శుభ కార్యం నిమిత్తం చేసే వ్యయమే కాక, నాల్గు విధాలా వ్యయం సూచింప బడే గ్రహ స్థితి గలదు. ఆర్జన కన్న వ్యయం అధికం విలువగల వస్తు సేకరణ అనుకూల వారం. ఆరోగ్య లోపం కనిపించగలదు. అప్పుగా తీసికొన్న ద్రవ్యాన్ని గూర్చి యిబ్బందులుండగలవు. ఉద్యో గంలో జాగ్రత్త వహించడం ఎంతైనా అవసరం. స్త్రీలకు : ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రాగలవు. గృహ కార్యభారం అధికం. ఖర్చులు అధికంగానే ఉండగలవు.

తుల శుభ కార్యాలు, దైవ కార్యాలు సుము ఖంగా నడుస్తాయి. సంతానాన్ని గూర్చి చికాకులు ఉదయించగలవు. రావలసిన ధనాన్ని గూర్చి పేచీలు రాగలవు. అయినా ధనం రావడం కూడా జరుగు తుంది. దూర దేశాన్నించి మీ బంధువులు మీ యింటికి రాగలరు. మీ సహాయం అర్థించగలరు. ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. స్త్రీలకు : ఉద్యోగంలో అనుకూల మార్పులు, ఆదా యం, వస్తు సేకరణ ఆశింపదగిన వారం.

వృశ్చికం. శుక్ర, బుధుల వలన మీ యింట శుభ కార్యాలోచనలుండగలవు. విలువగల వస్తువులు సేకరింపగలరు. రాబడి ఆశింపదగిన వారం. చాలా మందికి వ్యాపారానుకూలత గల వారం. క్రీడారంగంలో చాలా మందికి అనుకూలత గలదు. దండుగ ఖర్చులు విశేషం. గత వారంగా వేదించే విషయాలు ఒక దారికి రాగలవు. స్త్రీలకు : వ్యాపారోద్యోగాలలో అనుకూల మార్పులు రాగలవు.


ధనుస్సు కృషి చేయండి. అన్ని రంగాలలో అనుకూల వారం. వ్యాపార విషయంలో గతవారం కన్నా జోరుగా సాగుతాయి. అనేక కొత్త విషయాలు తెలిసికోగలరు. శుభ కార్య విషయాలలో చాలా అనుకూలత సమకూడగలదు. విందు వినోదాలతో కాలక్షేపం చేయగలరు. మాట చాతుర్యంతో చాలా మందిని ఆకట్టుకుని కార్యసాధన గావించగలరు. స్త్రీలకు : కళా రంగఖ్యాతి, ఆదాయంగల వారం.

మకరం మీ రాశికి అష్టంలోగల గ్రహాలు ఒక వంతు హాయిని, ఆర్థిక లాభాన్ని కూర్చినమా, మరొక విధంగా బాధాకరంగా ఉండగలవు. వ్యాపారం నిరుత్సాహంగా కనబడుతుంది. ఆస్తిని అమ్మడమో, వస్తువులను తాకట్టు పెట్టడమో, కొందరి విష యంలో చెప్పదగును. ఈ రాశి యువకులకు క్రీడా రంగానుకూలత చేకూరగలదు. స్త్రీలకు : ఉత్సాహ వంతమైన వారం. వ్యాపారంలో ఏం కనిపించదు.

కుంభం. వ్యవహారాలలో మీకు పోటీ సంభ విస్తుంది. ఉద్యోగంలోకూడ చాలమందికి చిక్కులు సంభవించగలవు. చుట్టుప్రక్కల వారితో చాలమందికి కీచులాటలు సంభవించవచ్చు. స్వజనంతో తగాదా లుంటాయేమో చూచుకోండి. రచయితలకు వ్యాసం గం ఫలించి ఆదాయంలో అభివృద్ధి కనిపిస్తుంది. స్త్రీలకు : గృహానందం, విందులు, వినోదాలతో కాలక్షేపం సంభవం. అనుకున్న కార్యాలలో సుము ఖత చేకూరుతుంది.

మీనం ఈ వారంలో మీకు అనేక రీతుల మేలు జరుగనున్నది. ధనాదాయం సంభవించనున్నది. చుట్టుప్రక్కల చేరే, స్తోత్రప్రియులను గమ నించండి. ఉద్రేకంతో మాటలాడరాదు గదా! నేర్పుతో అనేక విధాల మేలు పొందనున్నారు. కృషి చేయండి. అనుకూలమైన వారం. గొప్ప వారి సహకారం లభించనున్నది. స్త్రీలకు : రచనా వ్యాసం గం ఫలితానికి రావటం, ఇంట శుభ కార్య ప్రస్తావన ఉండటం, ఉద్యోగంలో హాయి చిక్కటం వారఫలం.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



ధర్మపథం శాస్త్రజ్ఞానం-ఆత్మజ్ఞానం

— బులుసు వేంకటరమణయ్య

శైశవంలో అక్షరాభ్యాసం జరిపిన తర్వాత బుద్ధిమంతులు చక్కగా విద్యాభ్యాసం చేసి అనేక శాస్త్రాలలో పాండిత్యం సంపాదిస్తారు. సంగీత, సాహిత్యాలలో నిపుణులయి, తమ విద్యా ప్రదర్శన మూలంగా గొప్ప కీర్తిని గడిస్తారు నలుగురి మెప్పు పొందుతారు. అందు మూలంగా ధనాన్ని సంపాదిస్తారు. ఈ విద్యలన్నీ లౌకిక సుఖానికేకాని పారమార్థికానికి ఉపయోగించవు. తరణోపాయానికి తగవు.

శ్రీ శంకర భగవత్పాదులు ఒకప్పుడు శిష్యులతో కాశీలో ఒక వీధినుంచి వెళ్తూ ఉన్నప్పుడు, ఒకడు వ్యాకరణం ధాతుపాఠంలో 'డు కృ ఞ్ కరణే' అని వల్లె వేస్తూ ఉండడం చూచి,

"సంప్రాప్తే సన్నిహితే కాలే
నహి నహి రక్షతి డుకృఞ్ కరణే"

అని అన్నారట! అదే వారి 'భజగోవింద' ప్రబోధంలో చేరినది. "మరణకాలం చేరువ పడినప్పుడు నీ యీ వ్యాకరణం నిన్ను కాపాడదు. గోవిందుణ్ణే సేవించు" అని దీని అర్థం. కావలసినది తరణోపాయమైన ఆత్మజ్ఞానం అంతేకాని శాస్త్ర జ్ఞానం కాదని దీని భావం. విద్వాంసుల శాస్త్ర పాండిత్యం భుక్తికి పనికి వస్తేదేకాని ముక్తికి పనికివచ్చేది కాదని శ్రీ శంకరులే "వైదుష్యం విదుషాం తద్వ ద్భుక్తయే న తు ముక్తయే" అని చెప్పియున్నారు. ఆత్మ జ్ఞాన ప్రాశస్త్యాన్ని గురించి వారే ఇలా తెలిపారు—


"శబ్దజాలం మహారణ్యం
చిత్త భ్రమణ కారణమ్,
అతః ప్రయత్నాత్ జ్ఞాతవ్యం
తత్త్వజ్ఞా స్తత్త్వ మాత్మనః"

శాస్త్రాలలోని శబ్దజాలమంతా మహారణ్యంవలె అయోమయమైనది. మహారణ్యంలో చిక్కుకొన్న వారికి క్రూర జంతువుల భయంవలె మనస్సుకు – వీటు పోవడానికి తెలియక చాంచల్యం కలిగినట్లు, శాస్త్రాలు నేర్చిన విద్వాంసునికి మనస్సు భ్రమించి పోతుంది. అందువల్ల మతిమంతుడు శాస్త్ర వాసనకు చిక్కి కాలవ్యర్థం చెయ్యకుండా బ్రహ్మవేత్త కావలసి ఉంటుందని దీని అభిప్రాయం. శాస్త్ర జ్ఞానం కంటె ఆత్మజ్ఞానమే అత్యుత్తమం

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



వల

పైడిపాల

'కంగ్రాచ్యులేషన్స్' తలుపు తెరిచిన సీతారాం చేతిని మృదువుగా నొక్కాడు మధు.

"అరే – ఇప్పుడే లేవడమా? రాత్రి పెళ్ళికూతురు కల్లోకొచ్చి అల్లరి చేసిందేమిట్రా?"

"ఛ! ఛ! అదేం కాదు."

"ఛ! ఛ యా? – ఓరి బడుద్ధాయ్, అందమైన కలలు రావడం కూడా నేరమే?"

"అదికాదురా – నువ్వు రాత్రే వస్తున్నట్టు రాశావు కదా–నీ కోసం ఎదురు చూసి చూసి..."

"నిజం చెప్పనా? – నేను రాత్రే వచ్చాను."

"మరి నేను పలకలేదా?"

"లేదురా. నేనసలు నీ రూంకే రాలేదు. స్టాండ్‌లో బస్ దిగేసరికి పదయింది. నీ రూంకి వద్దామనుకుంటుండగా ఓ చిన్న కేస్ తగిలింది అమలాపురం వెళ్ళాలంట. వేషం, భాష – చూస్తే ఎవరూ అక్షరాలు రావనుకోరు. అలా పొరపడే కండక్టరు కూడా బస్సెక్కించుకొని వుంటాడు. తీరా టిక్కెట్టు తీసుకొనేటప్పుడు ఆమె ఎక్కాల్సిన బస్ అదికాదని తేలిపోయింది. ఈ వూళ్ళో దిగితే అసలు బస్ దొరుకుతుందని చెప్పి ఇక్కడ దింపేసి వెళ్ళిపోయాడు కండక్టరు. ఇక్కడ దిగిన తర్వాత కూడా ఒకటి రెండు బస్‌లు వెళ్ళిపోయాయట. అవి తనెక్కాల్సిన బస్సో కాదో అడగడానికి నామోషి. అలాంటి పరిస్థితిలో ఆపద్బాంధవుడిలా నేను తగిలాను. ఒంటరిగా వుందని పలకరించాను. మొదట్లో జాలిపడి నిజంగానే బస్సెక్కించి పంపించేద్దామనుకున్నాను. కాని అప్పటికే లాస్ట్ బస్ వెళ్ళిపోయింది. కబుర్లలో ఆమె గంగిగోవని పసికట్టేశాను. మొదట్లో కొంచెం మొరాయించినా ఆ తర్వాత మెత్తబడిపోయింది. రాత్రంతా సత్రంలో ఆనందంగా గడిపి పొద్దుటే దాన్ని బస్సెక్కించి వస్తున్నా."

"నీ కథలు నేను నమ్మను. బస్‌స్టాండులోను, సినిమాహాలులోను, హాస్పటల్‌లోనూ–ఎక్కడబడితే అక్కడ పిట్టల్ని పట్టెయ్యడానికి నీ దగ్గరేమయినా మంత్రముందా? అంత తేలిగ్గా లొంగిపోతారంటే ఆడజాతిమీదే నాకు అనుమానం వస్తోంది."

"ఇంగ్లీషులో ఓ సామెతుంది. పాతివ్రత్యం అవకాశం రానంతవరకేనని. అలా అని ఆడవాళ్ళంతా ఈ బాపతేనని నేననను. కాని ఇందులో ఓ చిన్న రహస్యముంది. నేను మిధునరాశిలో పుట్టాను. మెత్తబడే గుణం వున్న ఆడవాళ్ళు నాలాంటివాడికి ఇట్టే లొంగిపోతారు. నేను గట్టిగా రెండు నిముషాలు మొహంవంక పరకాయించి చూసి అది పిట్టో కాదో చెప్పెయ్యగలను కూడా."

"ఈ సొరకాయకోతలు నాదగ్గర చాన్నాళ్ళుగా కోస్తున్నావ్. నేను చూస్తుండగా ఓ కేస్ పట్టి అప్పుడు నీ శక్తి గురించి చెప్పు."

"ఎంత బెట్?"

"వంద రూపాయలు."

'సరే! పందెం ఖాయం. నే నెలాగూ నాల్రోజులు సెలవు పెట్టి వచ్చాను. నే వెళ్ళేలోగా నా తడాఖా చూద్దువుగాని"

"చూద్దాంలే – పెళ్ళయి పిల్లలు పుట్టినా నీకే బుద్ధి పోలేదేమిట్రా?"

''ఏడిసినట్టుంది? — పెళ్ళయితే వేట మైసెన్సు పోతుందేవిటి? — ఆ మాటకొస్తే పెళ్ళవకుండా నువ్వేం ఉద్ధరించావట? బై దిబై నీ వుడ్‌బి ఎలా వుంటుంది? నీ దగ్గిర అమ్మాయి ఫోటో ఏదైనా.. ?''

''లేదు నేనసలు అమ్మాయినే చూళ్ళేదు. మా వాళ్ళకి నచ్చింది. ఖాయం చేసేశారు''

''శేష్. ఇరవయ్యో శతాబ్దంలో కూడా అమ్మాయిని చూడకుండా పెళ్ళి చేసుకుంటున్నావంటే నీకో సన్మానం ఏర్పాటు చెయ్యాల్సిందే. 'రాముడు మంచి పిల్లవాడు' మార్కు మనిషివి. పోనీ, పేరైనా కనుక్కున్నావా?''

''జానకి మైల గాలితో రూంలో అడుగు పెట్టావ్! ముందు మొహం, స్నానం కానియ్'' ఆ టాపిక్ నుంచి డైవర్ట్ చెయ్యాలని సీతారాం ప్రయత్నం.

''అవున్నా అమ్మమ్మని చూడ్డానికి వెళ్ళాలి ఆవిడింకా బతికుందో లేదో'' మధు 'బ్రీఫ్' తెరిచి బ్రష్, పేస్ట్ తీసుకొని బాత్‌రూంకేసి నడిచాడు.

సీతారాం, మధు హైస్కూల్లో క్లాస్‌మేట్స్. అప్పట్నుంచి మంచి స్నేహితులు సీతారాం పల్లెటూరు, పట్నవాసం కాని ఆ వూళ్ళో బ్యాంక్ ఉద్యోగం వెలిగిస్తున్న బ్రహ్మచారి మధు అమ్మమ్మ గారి ఊరు పక్కనే మైలు దూరంలో వున్న పల్లెటూరు అతగాడు అక్కడికి నలభై మైళ్ళ దూరంలోవున్న పట్నంలో నాలుగంకెల జీతం వచ్చే ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం ముసలమ్మకి వంట్లో బావుండకపోతే చూడ్డానికని వచ్చాడు మధు.

* * *

ఆకాశం కనకాంబరం రంగు చీరలో సిగ్గు లొలక బోస్తున్న చిన్నదిలా వుంది.

బస్‌స్టాండ్ అందమైన పూలతోటలా వుంది.

స్టాండ్‌లో ఓ మూల మధు, సీతారాం నిల్చున్నారు చల్లని 'పిల్ల' గాలుల నాస్వాదిస్తూ మధు కబుర్లు చెబుతూనే వున్నాడు. అతని కళ్ళు తుమ్మెదల్లా పరిభ్రమిస్తున్నాయి.

''ఇవాళ మూడోరోజు. పందెం పేరు చెప్పి నాకైతే ఎంతా పాడు చేస్తున్నావు. అంతేకాదు నేనిలా వరసగా బస్‌స్టాండ్‌లో బీట్ కాయడం చూస్తే తెలిసిన వాళ్ళు అపార్థం చేసుకొనే అవకాశం వుంది కూడాను''

''మైడియర్ సీతారాం. నిన్ను చూస్తే జాలేస్తుంది నీలాంటి వాళ్ళు సమాజం కోసం బతికే మనుషులు. పై వాళ్ళేదో అనుకుంటారని నీక్కావాల్సింది తినడం మానేస్తావా? — ఇదీ అలాంటిదే. నీలాంటి వాడే మాకో లెక్చరర్ ఫ్రెండ్ వున్నాడు. అన్నీ అనుభవించాలనే సరదా లోపలుంది— కానీ పైకి భయం. అఫ్‌కోర్స్ — అతని ఉద్యోగం కూడా అలాంటిదే అనుకో. ఓ సారేం జరిగిందో తెల్సా?''

''ఏమయ్యింది?'' కుతూహలంగా ప్రశ్నించాడు సీతారాం.

''చూశావా — ఎంత ఇంటరెస్టు చూపిస్తున్నావో. అతనూ ఇలాగే అన్నీ అడిగేవాడు. ఓ రాత్రి మా ఫ్రెండ్సంతా కేబరే చూడ్డానికని కేసి బయలుదేరుతుండగా అతను బ్రతిమాలించుకొని వచ్చాడు కళ్ళకు చేతులడ్డం పెట్టుకొని 'కేబరే' అంతా దివ్యంగా చూశాడు కాని మాటి మాటికి 'రామ... రామ ... బొత్తిగా సిగ్గు లేకుండా...' అంటూ నీతి పురాణం ప్రారంభించి మమ్మల్ని మాత్రం చూడనివ్వకుండా చంపేశాడు. అలాగే—నీకూ మనస్సులో కోరిక వున్నా పైకి బుద్ధిమంతుడనిపించుకోవాలని ఏవ....''

''లేకపోతే నీలా బరి తెగించి బజార్న పడమంటావా? పందెం వద్దూ, పాడూ వద్దూ. రా — వెళ్ళిపోదాం''

''అమ్మమ్మ. నువ్వు వద్దన్నంత మాత్రాన పందెం రూపాయల్నంత తేలిగ్గా వదిలేసుకుంటావా? అవును — ఆ అమ్మాయిని చూశావా? అరగంట నుంచి అలాగే షెల్టరులో నిల్చొని వుంది. ఏ బస్సొచ్చినా ఎక్కడం లేదు'' కనుసైగ చేసి చూపించాడు మధు అటు చూశాడు సీతారాం.

తెల్లని పాలిస్టర్ చీర... మెళ్ళో ముత్యాల లాకెట్...తల్లో మల్లెపూల చెండు...పసిమిఛాయ... ఆ సాయంత్రం చిరుజల్లులో తడిసి వచ్చిన పావురంలా వుంది. వయసు పొంగులకు పుస్తకాలు అడ్డెట్టుకొని నిల్చున్న ఆ వయ్యారిని చూడగానే సీతారాం మనస్సు జివ్వుమంది.

''చాలా బావుంది ఆ అమ్మాయి...'' అర్థోక్తిలో ఆగాడు సీతారాం.

''ప్రయత్నిస్తే వల్లో పడేలావుంది'' మధు పెదవులపై చిరునవ్వు లాస్యం చేసింది.

''ఇంపాజిబుల్. కాలేజి స్టూడెంటులా వుంది''

''బావుంది. నా పందెం ఇలాంటి ఫిగర్‌ని పడతాననే కదా! బజారు వాళ్ళయితే పందెం ఎందుకు...?''

''అయితే మరి రంగ ప్రవేశం చెయ్యి''

''కంగారు పడకు. దానికీ సమయం, సందర్భం వుంది. ఆ అమ్మాయిని చూడు. మనకేసి క్రీగంట చూస్తోంది. మనం తనని చూస్తున్నామని పసికట్టి మరీ వయ్యారాలు పోతోంది బండి లైనులో కొస్తోందన్న మాట''

సీతారాం ఆ అమ్మాయి కళ్ళమీద కవిత్వం చెపుతున్నాడు. ఆ కొత్త బిచ్చగాడి ఆవేశాన్ని గమనించి మధు ఆటలు పట్టిస్తున్నాడు. బస్‌స్టాండ్‌లో నియాన్ లైట్ల వెలుతురు వెన్నెల్లా పరుచుకొంది.

వాచీ చూశాడు మధు. ఏడు మిద అయింది. ఆ అమ్మాయి అక్కడనుంచి కదల్లేదు వచ్చి గంటన్నర దాటింది. వచ్చిన బస్‌నల్లా పరిశీలనగా చూస్తోంది తప్ప, ఏ బస్ దగ్గరికీ వెళ్ళడం లేదు.

''రాం, నువ్విక్కడే వుండు. నే వెళ్ళి కదిలిస్తాను.'' మధు నిర్భయంగా ఆ అమ్మాయి దగ్గరకెళ్ళాడు.

అంతవరకు ఆ అమ్మాయితో మాట్లాడుతున్న బామ్మగారు బస్సెక్కడంతో మధుకి ఆమెని పలకరించడానికి వీలుచిక్కింది. కాని అతణ్ణి చూడగానే ఆ అమ్మాయి తల తిప్పేసుకొంది.


''ఏవండీ. మీరెక్కడికెళ్ళాలి'' మర్యాదగానే అడిగాడు. ఆమె పట్టించుకోలేదు.

''మిమ్మల్నేనండీ'' రెట్టించాడు.

''మీకిదే వుద్యోగమా?'' మాట కటువుగా వున్నా, గొంతు మధురంగా వుంది.

''అహ... అపార్థం చేసుకోకండి. ఒంటరిగా వున్నట్టున్నారు... చీకటి పడిపోయింది. మీకు తెలుసో తెలియదో — ఈ పూరంత మంచిది కాదు. అంచేత మీ మేలు కోరి.. ''

''సారీ... మా బ్రదర్ బస్సులో రావాలి.



అతని కోసం ఎదురు చూస్తున్నాను. సినిమా టైమ్‌కి వచ్చేస్తానన్నాడు."

"అరరే... మరి టైం దాటిపోయింది కదూ — మీరింటికి వెళ్ళిపోకపోయారా ?"

"మాది రామాపురం. నేను కరణంగారమ్మాయిని. బస్ దిగి మైలు దూరం నడవాలండీ. ఒంటరిగా వెళ్ళాలంటే భయం. అంచేత ఏం చెయ్యాలో తెలియక ఇలా నిల్చుండిపోయాను."

"మీ అన్నెవరోగాని — అతగాడిమీద నాకు మహా కోపమొస్తోందండి. అపాయింట్‌మెంట్ యిచ్చిన తర్వాత ఆ మాత్రం బాధ్యత వుండొద్దండీ? పోనీ నన్ను తోడుగా వచ్చి డ్రాప్ చెయ్యమన్నారా ?"

"అమ్మో ! — మావాళ్ళు కోప్పడతారు"

"పోనీ — ఈ వూళ్ళో తెలిసిన గర్ల్ స్టూడెంట్స్ ఎవరూ లేరా ?"

"ఉన్నారనుకోండి. అర్ధరాత్రి వాళ్ళిళ్ళకు వెళ్ళడం ఏం బావుంటుంది ?"

"మరి మీరింటికి వెళ్ళకపోతే ఏం అనరా?"

"తప్పు నాది కాదు కదా- ఏదో సర్ది చెపుతాను" ఆ అమ్మాయి మొహంలో ఆందోళన ద్యోతక మౌతోంది.

"అయితే, మీ కభ్యంతరం లేక పోతే మా చుట్టాల ఇళ్ళొకటి ఖాళీగా వుంది. రాత్రికి మీరు నిర్భయంగా అక్కడుండొచ్చు"

"అమ్మో ! నాకు భయం"

"చూడండి. మీరు నన్ననుమానిస్తున్నట్టున్నారు. నేనేం రోడ్‌సైడ్ రోమియోని కాదు — కాలేజి కుర్రాణ్ని కాదు. లక్షణంగా ఆఫీసరు ఉద్యోగం చేస్తున్న వాణ్ని. ఏదో మీ స్థితి చూసి జాలిపడి ... బైది బై మీ పేరు..."

"సుజాత"

"ఏం చదువుతున్నారు '

"ఇంటర్"

"మీకు తెలుగుకి శాస్త్రిగారొస్తార ? — అదే సన్నగా, ఎర్రగా, పొడవుగా..."

"ఆ... ఆ..."

"అతను నాకు బెస్ట్‌ఫ్రెండ్. కొద్దిలో తప్పిపోయింది గాని నేను కూడా లెక్చరర్ కావాల్సిన వాణ్నే"

"మీ కంత వయసున్నట్టు కనిపించటం లేదు. కాలేజి స్టూడెంటను కున్నాను."

"ఎంప్లాయీనయినంత మాత్రాన తాతగారనుకుంటున్నారా, ఆ మాటకొస్తే నేనింకా ఒంటరి గాణ్నే"

వల

"మీరు భలే గమ్మత్తుగా మాట్లాడతారే ?"

"మీరు మాత్రం — మాటలోనూ, చూపులోనూ మత్తే"

మధు సుజాత అందాన్ని పొగడుతున్నాడు... మాటలు పరిహద్దు'న్ని చెరుపుతున్నాయి. కాలం కళ్ళు కప్పతున్నాయి.

అవతల ఒంటరిగా నిల్చున్న సీతారాంకి బోరు కొడుతోంది మధు చాకచక్యానికి సీతారాం ఆశ్చర్యపోతున్నాడు — అతని అదృష్టానికి అసూయ పడుతున్నాడు. మరో అరగంట గడిచిన తర్వాత మధు సుజాతని తీసుకొచ్చి సీతారాంకి పరిచయం చేశాడు.

వాళ్ళు రెండు రిక్షాల్లో మధుకి పరిచయం వున్న సత్రం చేరారు. మధుని చూడగానే అక్కడున్న నౌకరు ధర్మన్న నమస్కారం చేసి తలుపులు తెరిచాడు.

"మా వాళ్ళు తిరుపతి వెళ్తూ ఇల్లు నాకప్పగించి వెళ్ళారు. ఇతను వాళ్ళ నౌకరు" అని చెప్పి, మధు సుజాతను ఇంట్లోకి తీసుకెళ్ళాడు. లోపల మంచాలు, ఫ్యాను.. అన్ని సౌకర్యాలూ వున్నాయి. మధు ధర్మన్నని మీల్స్ కేరియర్ తెమ్మని పురమాయించాడు.

"మీకు శ్రమ కలిగిస్తున్నాను" సుజాత నొచ్చుకొంది.

"అందమైన వాళ్ళకోసం శ్రమ పడ్డంలో ఆనందముంది" మధు చిలిపిగా నవ్వాడు.

సీతారాం ఆమె సొగసుని చూసి విచలితుడై పోతున్నాడు. మధు, సుజాత చిరపరిచితుల్లా నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడు కోవడం అతనికి దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఏం మాట్లాడాలో తెలియక వాళ్ళ సంభాషణలో పాలు పంచుకోలేక పోతున్నాడు.

ఇంతలో ధర్మన్న కేరియర్ తీసుకొచ్చాడు. సుజాత చనువుగా కేరియర్ విప్పి ముగ్గురికీ వడ్డించింది. సీతారాం బిడియ పడుతున్నాడు.

"మీ చెయ్యి తగలడం వల్ల హోటలు భోజనాన్ని కూడా హోమ్లీగా ఫీలవుతున్నా. ఇలాగే జీవితం పొడుగునా..."

"పాపం — ఆశ" సుజాత కళ్ళు చేపపిల్లల్లా మెరిశాయి.

భోజనాలయిన తరువాత కూడా మధు సుజాతల కబుర్లు తెమలడంలేదు. సీతారాంకి సిగ్గు, భయం — ఆపైన నిద్ర ముంచుకొస్తున్నాయి.

"మావాడికి నిద్రొస్తున్నట్టుంది. జాగ్రత్తగా తలుపులు వేసుకొని పడుకోండి. ఏం భయంలేదు."

"అమ్మో ! నేనొక్కదాన్నే..." కళ్ళు పెద్దవి చేసింది.

"మరి జంటగా పడుకుందామంటారా ?" కన్నుగొట్టాడు.

"ఛీ! పొండు" ఆమె సిగ్గుల భరిణయింది.

"జంట పాటలు నాకు రావండీ" మధు నవ్వుతూ సీతారాంని బయటికి తీసుకెళ్ళి చెవిలో గుసగుసలాడాడు.

మధు లోపలకు వెళ్ళాడు.. తలుపులు మూసుకున్నాయి.

గాజుల గలగలలు...నవ్వుల కిలకిలలు...మధురమైన నిట్టూర్పులు...

సీతారాం మెదడులో హోరు... ఆలోచనల పోరు... ఆడజాతిమీద అనుమానం... అసహ్యం...

'కొన్ని గంటల్లో కన్నెపిల్లని మాయమాటల్తో మచ్చిక చేసేసుకున్నాడు మధు... పైగా కాలేజీ పిల్ల... అది మాత్రం ఎంత ధైర్యంగా వాడితో వచ్చేసింది. అది ధైర్యం కాదు...అమాయకత్వం... ఆమె అందం అతని పతనానికి హారతై పోతోంది. అయితే తనకు కాబోయే భర్య జానకి కూడా... ?'

ఆలోచనలు అనుమానాలు కలగాపులగంగా అతణ్నే కలవరపెడుతున్నాయి. యాంత్రికంగా అతను రోడ్డెక్కాడు... !

* * *

ఆ వుదయం మధు విజయ గర్వంతో సీతారాంని తట్టి లేపాడు.

"రాం... నువ్వు నిజంగా నాకు చాలా హెల్ప్ చేశావ్. నీ వల్లే నాకంత స్వీట్‌కేక్ దొరికింది. అచ్చమైన అనాఘ్రాత పుష్పం. పాపం అమాయకురాలు... నేను నిజంగా పెళ్ళి చేసుకుంటానని నమ్మి మోసపోయింది. మళ్ళీ ఈ రాత్రి కూడా వస్తానంది తెలుసా ?..." మధు ఆనందంగా ఈల వేస్తున్నాడు. ట్విస్టు చేస్తున్నాడు.

"ఛ ! ఛ ! వందరూపాయలు పోయినందుకు కాదు .. నా కళ్ళ ముందే ఓ కన్నెపిల్ల బ్రతుకు నలిగిపోయింది" సీతారాం సుజాత మీద జాలి పడుతున్నాడు.

సరిగ్గా అదే సమయంలో —

"పాపం — పిట్టల వేటగాడు ! నేను నిజంగా కాలేజీ అమ్మాయినని నమ్మి మోసపోయాడు. మామూలు బేరమయితే పదోపరకో ముట్టేది అలాంటిది ఒక్కరాత్రికి బంగారపు ఉంగరం ఇచ్చేశాడు అమాయకుడు. ప్రేమ గుర్తట! ఈ రకం ప్రేమే బావుంది" అనుకుంది అప్పుడే ఇల్లు చేరిన వేశ్య నాగమణి ఉరఫ్ సుజాత !

[సోదరుడు శ్రీ పి. రామారెడ్డి, మైచ్ప వేవేజర్, మిత్రుడు ఎస్. గంగిరెడ్డిగార్లకు కృతజ్ఞతతో...] ●


చెమటకాయల యొక్క
దురద, మంట బాధను
మరిచి పోండి.
నైసిల్
ఉపయోగించండి.
అతిశీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడరు
చెమటకాయల పౌడర్
మాత్రమే మీకు దురదలు, మంటల
చికాకుల నుండి అతి శీఘ్రంగా
ఉపశమనము నిస్తుంది.
ప్రత్యేకమైన ఔషధీయుక్త నైసిల్
చెమటకాయలను ప్రతి దశలోనూ
ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను ఆపుతుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారియైన సూక్ష్మ జీవులను నాశనము చేస్తుంది.
4. శరీరమునకు ఉపశమనము నిస్తుంది.
2 ప్యాక్‌లలో దొరుకును — "బ్లూ" మరియు "శాండల్ వుడ్"
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్ పొందండి.
చెమటకాయలను మరువండి.
కేవలం 6 రూపాయల 63 పైసలు.*
*గరిష్ఠ రీటైల్ ధర. స్థానిక పన్నులు అదనం
GN-79-364-Tel

సినిమా విశేషాలు

—జి.వి.జి

సీతారాములు
కలిమికి లేమికి మధ్య పోటీ

టెలిఫోన్ బెల్ మోగింది. మిల్లు యజమానురాలు సీత (జయప్రద) రిసీవర్ అందుకుంది "హలో!"

"గుడ్ ఈవెనింగ్, మేడమ్! నన్ను రాము అంటారు లేబర్ యూనియన్ లీడర్ని మాట్లాడుతున్నాను," అన్నాడు రాము (కృష్ణంరాజు)

"ఇక్కడకు ఫోన్ చెయ్యాల్సిన అవసరం లేదు"

"అవసరం ఉంది కాబట్టే ఇక్కడికి ఫోన్ చేశాను, మేడమ్!"

"ఏమిటో అవసరం?"

"నన్నెందుకు సస్పెండ్ చేశారో చెప్పండి"

"ఆ విషయం ఆఫీసుకు వెళ్లి తెలుసుకో లేదనుకుంటే రేపు పేపర్లో వస్తుంది చదువుకో"

"మీరు పేపర్లో వేసేది కరెక్ట్ అని గారంటీ ఏమిటి?"

"కరెక్ట్ కాకపోయినా — నువ్వు ఆర్గ్యూ చెయ్యవలసింది ఇక్కడ కాదు. కోర్టు ఉంది అక్కడ. నువ్విలా ఫోన్ చెయ్యడం మొదలు పెట్టావంటే, నీమీద న్యూసెన్స్ కేసు పెట్టించి, అరెస్ట్ చేయిస్తాను"

"మేడమ్! మీరు కేసు పెట్టినా — లాకప్ వేయడానికి పోలీసులు అంత పిచ్చివాళ్ళనుకోకండి. కేసు పెట్టడానికి మీకెంత శక్తి ఉందో — పెట్టిన కేసు కాదని వాదించడానికి మాకూ అంత శక్తి ఉంది," అంటూ రాము చివాలున రిసీవర్ను హుక్‌మీద ఉంచేశాడు.

సీతముఖం తీక్షణంగా మారింది.

దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో హీరో కృష్ణంరాజు సమర్పించే జయకృష్ణ మూవీస్ "సీతారాములు" చిత్రాన్ని జూన్‌లో విడుదల చేయదలచినట్లు నిర్మాత జయకృష్ణ తెలియజేశారు. సత్యనారాయణ, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, కె వి ఛలం, మోహిని, జయమాలిని, సుకుమారి, తదితరులు ముఖ్య పాత్రలు ధరిస్తున్నారు. సత్యం, పి ఎస్ ఆర్ స్వామి, జి జి కృష్ణారావు, గమిడి కనకేశ్వరరావు, తేలంగి నరసింహారావు, ఎం రామారావు తెరవెనుక కృషి చేస్తున్నారు. "ఈ చిత్రంలో కలిమికి నాయిక, లేమికి నాయకుడు ప్రతినిధులు. దాంపత్య జీవితంలో ఇద్దరి ఆలోచనలు ఒకటే అయినా — బయట జీవితంలో ఇద్దరి ఆశయాలు, ఆచరణలు వేర్వేరు. కలిమి — లేమి కలిసి విజయాన్ని కూడా సాధించగలవని నిరూపించే చక్కని ఇతివృత్తం," అని తెలిపారు దాసరి.



'కేటుగాడు'లో మోహన్‌బాబు, జయమాలిని

తొలి కోడి కూసింది

కానూరి రంజిత్‌కుమార్ నిర్మించే రంజిత్ ఆర్ట్స్ "తొలి కోడి కూసింది" కె బాలచందర్ దర్శకత్వంలో గ్రామీణ కథాంశం గల తొలి కమర్షియల్ చిత్రం. రాజమండ్రికి దాదాపు పన్నెండు కిలోమీటర్ల దూరంలో కోరుకొండకు వెళ్లే మార్గంలో ఉన్న దోసకాయలపల్లిలో చిత్రీకరణ ముగిసింది. "తొలి కోడి కూతతో సుషుప్తావస్థలో ఉన్న పల్లె జాగృతమౌతుంది. పెద్దరికమనే మేలిముసుగు ధరించిన కొందరు అవకాశవాదుల దుష్కృత్యాలను ఎదుర్కొంటూ, నిద్రాణమై ఉన్న గ్రామీణులను మేల్కొలిపి, కార్యరంగంలోకి దూకించిన ఓ పల్లె 'సీమ' కథ. చక్కని కన్నెపిల్ల కనిపిస్తే వాలు ఒకరికి తెలియకుండా మరొకరు ప్రయత్నాలుచేసే తండ్రీకొడుకుల దురాగతాలను అరికట్టడానికి పూనుకున్న సీమ వాళ్ళిద్దర్నీ ప్రేమిస్తున్నట్లు నటిస్తుంది. ఆమెను దక్కించుకోడానికి అడ్డుగా ఉన్న తండ్రిని హతమార్చేందుకు కొడుకు పూనుకునేవరకు పరిస్థితులు విషమిస్తాయి," అని సంభాషణలకర్త గణేశ్‌పాత్రో క్లుప్తంగా చెప్పారు. సీమ, మాధవి, సరిత, శరత్‌బాబు, ప్రసాద్‌బాబు, ధూళిపాళ, నల్లిబాబు, కాకినాడ శ్యామల, యూన్నితోపాటు మద్రాసు ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన విజయవాడ వాస్తవ్యుడు ప్రసన్న, జీవా (గుంటూరు), శాంతారామ్ (బెంగళూరు) ఈ చిత్రం ద్వారా పరిచయం గావింపబడుతున్నారు. ఎం ఎస్ విశ్వనాథన్ స్వరకల్పనలో ఆత్రేయ గీతాలు రాశారు. ఇతర సాంకేతిక నిపుణులు బాలచందర్ యూనిట్‌లోనివారే.

"టాక్సీ డ్రయివర్"

కృష్ణంరాజు హీరోగా విశ్వ చిత్ర సినీ ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై జి ఆర్ కె రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తారు. "జూలైలో షూటింగ్ మొదలవుతుంది," అన్నారు డైరెక్టర్ కట్టా సుబ్బారావు.

సులభంగా జీర్ణమయే బియ్యపు సీరియల్
మీ పాప ఆహారానికి తెస్తుంది కొత్తదనం



మీ పాపకి 4 నెలలు వస్తే, అతని ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టండి అతనికి మొట్టమొదటగా ఉపయోగించతగిన ఘన పదార్థం నెస్టమ్ బేబీ సీరియల్. రైస్.

జీర్ణం చేసుకోవడం సులభం
బియ్యం నుంచి తయారయిన సీరియల్ జీర్ణం చేసుకోడానికి సులభమయినది

పలురకాలు
పాలతో నెస్టమ్‌ని యివ్వడం ప్రారంభించండి. పాప పెరుగుతూ వుంటే, ఆహారంలో నెస్టమ్‌ని ఉడకబెట్టిన పండ్లు, వండిన మరియు మెత్తగా చేసిన కాయగూరలు, పప్పులతో పలురకాలుగా ప్రవేశ పెట్టండి.

నెస్టమ్®
బేబీ సీరియల్
రైస్



తయారుచేయడం సులభం'



ముందుగ మరిగిన చెప్పుని పాలు పోయండి.



నెస్టమ్ చేర్చండి కలపండి.



తినిపించు టకు తయారు

NESTLE

SAA/FSL/N/1654/TEl

అల్లుడు పట్టిన భరతం-లో
అత్త ఆటకట్టు

సినిమా

మేనేజర్ దాసు, లాయర్ను వెంటబెట్టుకొని, మిసెస్ మాంబ ఇంటిమీద దాడి చేశాడు. "చెప్పండి, ప్లీడరుగారూ!" అన్నాడు.

"అమ్మా, మీరు వ్రాసిచ్చిన ఈ దస్తావేజుల ప్రకారం ఈ ఇల్లూ, మీ యావదాస్తీ దాసుగారికి చెందుతాయి," అన్నాడు లాయరు.

"ఓరి నీ హవుసు తగిలడిపోనూ. నేను నీకు ఆస్తి రాసిచ్చానా? దరిద్రపు వెధవా!" దాసుమీద మండిపడింది మాంబ.

"వాదనలనవసరం. ఇరవై నాలుగు గంటల లోగా ఇల్లు ఖాళీచేసి వెళ్ళకపోతే కోర్టుద్వారా మిమ్మల్ని మెడపట్టి గెంటిస్తాను!" హుంకరిస్తూ వెళ్ళిపోయాడు దాసు.

మాంబ ఇల బాదుకుంటూ, భర్త ప్రకాశం దగ్గరకొచ్చింది. "ఇప్పుడేడ్చి ఏం లాభమే! కట్టుకున్న మొగుడు ఊళ్ళో ఉన్నా - జీతం తీసుకుని పనిచేసే మేనేజర్ని నమ్ముకున్నావు కదా? అనుభవించు!" అంటించాడు ప్రకాశం.

"ఆ షేర్లూ, టాక్సులూ నా బొందా బోలీ అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి, సంతకాలు చేయించుకున్నాడండీ పీనుగు. ఇంత నమ్మక ద్రోహం చేస్తాడనుకోలేదు - దేవుడోయ్!"

"ష్! ఇంట్లో ఏడవకు! నీ మొగుడు చచ్చాడనుకుంటారు నలుగురూ."

ఇంతలో అల్లుడు ముత్యాలు వస్తూ, "అంతా విన్నాలే, మామా! అయినా, ఈ పెద్దోళ్ళ ఆస్తిపాస్తుల గోల మనకెందుకు? ఈ ఇల్లు పోతే నాకేం? ఏ-క్లాస్ నెంబరు వన్ అయిన ఇల్లు నాకుంది. రేఖ నాతోపాటు నా ఇంట్లో ఉంటూ, నేనమ్మే సరుకులు తయారుచేస్తూ ఉంటుంది," అన్నాడు.

"నా వెంకులు నా సైకిలుషాపులో సైకిళ్ళన్నీ చక్కగా తుడుస్తూ, సైకిళ్ళకు గాలి కొడుతూ ఉంటుంది," అని పూర్తిచేశాడు ప్రకాశం.

మాంబ నిలువునా నీరైంది.

"అత్త రమాప్రభను మామా అల్లుళ్ళయిన నాగభూషణం, కృష్ణంరాజు ఓ ఆట ఆడిస్తారు." అని సన్నివేశాన్ని డైరెక్టర్ కె. విశ్వనాథ్ విశదీకరించారు.

డి. వి. ఎస్. రాజు నిర్మించే డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ "అల్లుడు పట్టిన భరతం" వినోదాత్మక చిత్రంలో రంగనాథ్, అల్లు రామలింగయ్య, పద్మనాభం, మిక్కిలినేని, సాక్షి రంగారావు, జయసుధ, కవిత, నిర్మల, పుష్పకుమారి, అత్తిలి లక్ష్మి, ఝాన్సీ, మాస్టర్ తులసీరాం నటవర్గం. జంధ్యాల, చక్రవర్తి, జి. కె. రాము, కళాధర్, పి. వి. రామారావు, నందూరి విజయ్ ప్రభృతి సాంకేతికవర్గం.



రవికాంత్ నగాయిచ్ దర్శకత్వంలో "భగ్న ప్రేమ"

"సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభమై, నవంబర్‌లో పూర్తవుతుంది," అన్నారు సుశీల చిత్ర పతాకంలో పై చిత్రాన్ని నిర్మించే ఎస్. ఎస్. సుశీల. శరత్‌బాబు, చంద్రమోహన్, మంజుభార్గవి, ప్రభ, సుభాషిణి వగైరా తారాగణం. ముళ్ళపూడి సంభాషణలు రాస్తారనీ, డాక్టర్ ఎం. బాలమురళీకృష్ణ, చిట్టిబాబు స్వరకల్పనలో శ్రీశ్రీ గీతాలు రాస్తారనీ కథకుడు ఆర్. శివరాజన్ తెలియజేశారు.

'గోల నాగమ్మ'లో సత్యనారాయణ, హలం

రాఖా చూపిన తడాఖా

విజయ్ (మురళీమోహన్) వేగంగా కారుని డ్రయివ్ చేసుకుంటూ వచ్చి సడన్‌బ్రేక్‌తో గీత (మాధవి) ముందు ఆపాడు అతని చేతిమీద చారను చూసి, "ఈ చారేంటి? నువ్వు ఫైటింగ్‌లూ అవీకూడా చేస్తావా?" అడిగింది

"ఇదివరకు చేసేవాడ్ని ఇప్పుడు మానేశాను ఈ గుర్తు వెనక ఆ రోజులకు గుర్తుగా నిలిచి పోయింది"

"వెరీగుడ్! చాలా గొప్పోడివి, బుల్లోడా నువ్వు నాకు నీలాటివాడే కావాలి ఈ ఏరియాలో రాఖా అనే ఓ రౌడీ ఎదవ ఉన్నాడు వాడ్ని చూస్తే నాకు అరికాలు మంటెక్కుద్ది వాడి బాబుగాడి పెద్దులా ఫ్రీగా పనులు చేసిపెట్టు అంటాడు నువ్వు నా పేరు చెప్పి మరీ వాడి డిప్పెగరగొట్టెయ్యాలి బుల్లోడా! ఏం భయపడకు వాడొట్టి ఆర్బాటపు మనిషేనవ్వు – నరుకున్నవాడు కాదు చేతులెత్తి దణ్ణంపెడ్తే, తోక ఆడిస్తాడు పెయ్యెత్తితే, తోక ముడిచేస్తాడంతే," అని గీత అంటూండగానే రాఖా జీప్‌లో వేగంగా వచ్చాడు "బుల్లోడా! అదుగో! వాడొచ్చి ఏదైనా పనిచేసి పెట్టాలంటే – నువ్వు చెయ్యనని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పేయ్ వాడు చెప్పిందేదీ ఒప్పుకోకు మరీ రెచ్చిపోయి ధాంధూంలాడితే, కత్తి తీసి కసక్ కసక్ అని పొడిచి అవతలపారేయ్!" అంది గీత

రాఖా (శోభన్‌బాబు) జీప్ ఆపి, దూకాడు "ఏయ్! ఇదిగో! నిన్నే!" అంటూ విజయ్‌ను రమ్మని సైగ చేశాడు

"ఇదిగో ఏంటయ్యా ఇదిగో! ఏం – మాకు పేర్లు లేవా? పిచ్చివేషాలేశావో మా బుల్లోడు పచ్చడి చేసేస్తాడు జాగర్త!" అంది గీత గొప్పగా

రాఖా, విజయ్ దగ్గరికొచ్చాడు "ఏంటీ, నువ్వు నన్ను కొడ్తావా? అంతటి మొనగాడివా? ఓ బుర్రలేని ఆడదాని సలహా వింటే, దెబ్బతిని పోతావ్ జాగర్త! కుర్రాడివి!"

"బుల్లోడా! కత్తితీసి కసక్ కసక్‌మని పొడిచెయ్ పొగరణచెయ్!" అంది గీత

రెచ్చిపోయిన రాఖా "కత్తి చూపించి ఈ రాఖాని బెదిరిద్దామనా? ఏదీ ఏదిరా కత్తి? తియ్ బైటికి!" అంటూ విజయ్‌ని లాగికొట్టాడు

గీత గాభరాలో పరుగునవెళ్ళి రాఖా జీప్ ఎక్కి స్టార్ట్‌చేసి, వేగంగా అతని మీదెక్కించబోయింది

"ఏయ్ అమ్మాయ్, ఆగు!" అంటూ రాఖా జీప్ బోనెట్‌మీదికి దూకి, గీతను పట్టుకున్నాడు "నా జీప్‌తో గుద్దించి నన్నే చంపెయ్యాలని చూస్తున్నావా?" అంటూ చెయ్యెత్తాడు

గత్యంతరంలేక విజయ్ పరుగునవచ్చి, "ఆగు! నీతో నేనొస్తాను పద!" అంటూ రాఖాతో బయలుదేరాడు

గీత స్థాణువులా నిలుచుండిపోయింది

శ్రీకాంత్ నహతా నిర్మాతగా సుందర్‌లాల్ నహతా సమర్పించే శ్రీకాంత్ పిక్చర్స్ "రాఖా" చిత్రానికి కె ఎస్ ఆర్ దాస్ దర్శకుడు




'సూపర్ మ్యాన్'లో సిలోన్ మనోహర్. సత్యనారాయణ, త్యాగరాజు



'బండోడు గుండమ్మ'లో ఒక దృశ్యం





సినిమా

శ్రీ అమ్మన్ క్రియేషన్స్

తమిళ చిత్ర నిర్మాత ఎస్. ఎ. రాజకన్ను ''అర్థాలు వేయి'' అనే చిత్రాన్ని తయారు చేయడానికి నిశ్చయించారు. ఆయనే స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు కూడా వహిస్తారు. శంకర్ గణేశ్ సంగీత దర్శకత్వంలో బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలు ఇటీవల రికార్డు చేశారు.

ఇరుగు - పొరుగు

★ డాక్టర్ తాళ్ళూరి కృష్ణకుమారి ''గ్రామత్తు ఆధ్యాయం'' అనే తమిళ చిత్రంలో నాయికగా నటిస్తోంది!

★ ''మరో ప్రపంచం'' హిందీ పరివర్తనం ''ఏక్ ఔర్ ఇతిహాస్''లో బాలసుబ్రహ్మణ్యం తొలిసారిగా లక్ష్మీకాంత్ – ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో ఒక హిందీ పాట పాడారు.

★ ''అబ్ మేరీ బారీ'' చిత్రంలో రేఖ తొలిసారిగా దేవ్ ఆనంద్ సరసన నటిస్తోంది. ఆ నాయిక పాత్రకు తొలుత పర్వీన్‌బాబీని బుక్ చేశారు కాని, ఆమె మానసిక రుగ్మతకు లోనైందున రేఖకు ఆ అవకాశం వచ్చింది. అలాగే పర్వీన్‌బాబీ నటించవలసిన ''నసీబ్''లో రీనారాయ్, ఆర్. కె. ప్రొడక్షన్స్ తాజా చిత్రంలో పూనమ్‌ధిల్లాన్, ''దౌలత్''లో జీనత్ అమన్, ''సాథే'' లో హేమమాలిని బుక్ అయ్యారు.

★ మునుపు ప్రచార చిత్రాల్లో నటించే రతి సినిమా తారగా బిజీ అయ్యాక 'మాడలింగ్' మానేసింది. ఇటీవల ఒక పబ్లిసిటీ సంస్థ అధినేత ఆమెకు తారస పడ్డప్పుడు ''మీరు సినిమా ఫీల్డుకు వెళ్లిపోయాక సరియైన మాడల్ గర్ల్ దొరక్క మేం నానా ఇబ్బందులు పడిపోతున్నాం,'' అన్నాడట. ''నేనెంత బిజీ స్టార్ నయినా – మాడలింగ్ మరచిపోగలనా? ఆ పోజులివ్వడంలో అదో ఆనందముంది,'' అంటూ రతి ఆ కంపెనీ వారి ఒక అడ్వర్టయిజ్‌మెంట్ షార్ట్‌లో ఇటీవల పాల్గొంది.

★ తెలుగు త్వరగా నేర్చుకోవడం కోసం సుజాత తన ఇంట్లో తెలుగు తెలిసిన పనివాళ్ళనే నియమించుకుంది. ఓ రాత్రి సుజాతకు ఫటాఫట్ జయలక్ష్మి హఠాత్తుగా మరణించినట్లు కలవచ్చిందట. మర్నాడు వేకువఝామునే జయలక్ష్మి ఇంటికి ఫోన్ చేసి, కల కల్ల అయినందుకు ఎంతో సంతోషించింది. జయలక్ష్మిని ఒక రోజంతా తన ఇంట్లో ఉండమని కోరి, అంగీకరింప చేసింది.

★ ''హరిశ్చంద్రుడు'' చిత్రంలో దర్శక నిర్మాత యు. విశ్వేశ్వరరావు రాసిన ''ఓ మొద్దు మొగుడా'' అనే పాటను జయచిత్ర పాడింది.

అనుభూతి అనం

కొడంగుంట రామచంద్రమూర్తి

జాతస్యహి ధ్రువోమృత్యు
ర్ధ్రువం, జన్మ మృతస్యచ!
తస్మాదపరి హార్యేర్థే :
నత్వం శోచిత మర్హసి!

ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవీ మరణించవలసిందే! మరణించిన ప్రతి జీవీ తిరిగి జన్మిస్తుంది... కాలప్రవాహంలో జీవన్మరణాలు రెండూ — గడ్డిపరకల్లా కొట్టుకుపోతూనే వుంటాయి... వాటిని పట్టుకుని వాటికోసమే ప్రాకులాడటంగానీ — పరితపించటంగానీ తగనివని!

ఎన్నో జన్మల పరిమాణంలో ఒక్కొక్క జన్మ కొన్ని క్షణాలేనేమో... ఆ కొన్ని క్షణాల వ్యవధిలోనే — ఎన్నోవేల అనుబంధాల్ని పెంచుకుంటాం... వాటి తాలూకు జ్ఞాపకాల్నీ, అనుభూతుల్నీ మోసుకుంటూ — జీవితం సాగుతున్నట్లు మనం మోసం చేసుకుంటూనే వుంటాం!

రోజులు సజావుగా వెళ్ళిపోతే — మన అదృష్టంగా భావిస్తాం! అదంతా మన ప్రతిభేనని విర్రవీగి పోతాం! ఆ రోజుల్లో — వంకరటింకర నీడలు కనిపిస్తే — అపశ్రుతులు వినిపిస్తే — విధి విలాసం అంటేనని సరిపెట్టుకుంటాం!...

జీవితం అంటే ఇంతే!!

* * *

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు...

మంచు కురవటం ఇంకా మానలేదు...

అమ్మ ఒడిలో ఆదమరచి నిద్రపోతున్న అందాల పాపలా ఆ ఊరు ప్రకృతి కాంత పయ్యెద క్రింద ప్రశాంతంగా నవళించి వుంది...

సరిగ్గా అప్పుడే 'ఆర్టీసీ' బస్సు అక్కడకు వచ్చి ఆగింది...

పసిపాప చిరునవ్వులా అందంగానూ, అమాయకంగానూ వున్న ఆ వూరికి చైతన్యాన్ని మోసుకొచ్చింది...

బస్సులోంచి రామమూర్తి క్రిందకుదిగాడు... చెదిరి పోయిన జుట్టును ఓసారి కుడిచేత్తో సవరించుకుని చుట్టూ చూశాడు.

"తన ఊరు ఎంతగా మారిపోయిందీ?" — అనుకున్నాడు...

అలా అనుకుంటూంటే అతని కళ్ళల్లో నిరాశలాంటి వెలుగూ, పెదవులమీద విరక్తిలాంటి చిరునవ్వూ మెరిసి మాయమయ్యాయి..

తన ఊరు!

అలా అనుకోవటంలో ఎంతటి సంతృప్తి వుందో, అది తన ఊరు కాకుండా పోతున్నందుకు కొండంత దిగులుగానూ వుంది...

తను అక్కడ పుట్టాడు... అక్కడే పెరిగాడు... ఎలిమెంటరీ స్కూల్లో చదువుకున్నాడు... స్నేహితులతో కలిసి మామిడి తోటల్లో తిరిగాడు... ఊరి చివరి కాలవలో ఈతవేర్చుకున్నాడు... వేణుగోపాల స్వామి గుడిలో ఎన్నోసార్లు గంటలు మ్రోగించాడు... నాన్న చేతిలో లెక్కలేనన్ని సార్లు దెబ్బలు తిన్నాడు... అమ్మ ఒడిలో అనేక సార్లు హాయిగా నిద్రపోయాడు...

చిన్నక్కయ్యల పెళ్ళిళ్ళయినప్పుడు — వాళ్ళతో



కొత్త సీరియల్ ప్రారంభం!

రోజులు తాను సీతామహాలక్ష్మితో మాట్లాడటం మానేశాడు.

కానీ ...

ఓ రోజు తాను కాలవలో స్నానం చేస్తున్నాడు. అప్పుడే చిన్న బిందె పట్టుకుని — నీళ్ళ కోసం వచ్చింది సీతామహాలక్ష్మి... నాలుగయిదు మెట్లుదిగి లోపలకు వచ్చింది. ఆ మెట్లు పాకుడు కట్టి వుండటం వల్ల కాలుజారి నీళ్ళల్లో పడిపోయింది. అప్పుడు తనే వెళ్లి ఆమెను లేవదీశాడు.

నీళ్ళల్లోంచి లేచి, తేరుకున్న తరువాత — ''అయ్యో! నా బిందె'' — అంటూ ఏడుపు లంకించుకుంది. అప్పటికే ఆ బిందె నీళ్లల్లో తేలుతూ కొంతదూరం కొట్టుకు పోయింది.

గబగబా తాను ఈదుకుంటూ వెళ్ళి, బిందెను తీసుకొచ్చి — ఆమెకు ఇచ్చాడు.

''మేం ఈత నేర్చుకుంటూంటే ఆ రోజున మీ నాన్నగారికి చెప్పావ్ ఇప్పుడు చూశావా ?... నాకు ఈత వచ్చింది కనుకనే నీ బిందె తెచ్చి ఇచ్చాను'' — అన్నాడు గర్వంగా

'గొప్పేలే !'' — అంటూ ఆ బిందెతో నీళ్లు ముంచుకుని వెళ్లిపోయింది సీతామహాలక్ష్మి.

ఇప్పుడు ఆ ఎత్తరుగుల ఇల్లు చూస్తూంటే— ఆనాడు జరిగిన ఆ సంఘటన భానుమూర్తి కళ్ళల్లో మళ్ళీ కదిలింది.

'విశ్వనాథం, సీతామహాలక్ష్మి ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారో ?' — అనుకుంటూ మళ్లీ ముందుకు కదిలాడు.

గుడిలోంచి పాటలుస్పష్టంగావినిపిస్తున్నాయి.

తన ఇంటికి దగ్గరగా వచ్చేశాడు.

తన ఇల్లు !!

చూడగానే పాడుపడిపోయిన శిథిలాలయంలా కనిపించింది. పెంకులన్నీ చాలా చోట్ల చెదిరి పోయాయి. గోడలకు అక్కడక్కడ పెళ్ళలు ఊడిపోయి వెలవెల పోతున్నాయి.

పదేళ్ళ క్రితం...

ఆ ఇల్లు ఎంత అందంగా వుండేది!

చిన్న బొమ్మరిల్లులా వుండేది. ఆ ఇంట్లో అమ్మా నాన్నా కలిసి కష్టాలు పంచుకుని కాపురం చేశారు... తాను ఆ ఇంట్లోనే పుట్టాడు. పన్నెండేళ్లు పెరిగాడు...పెద్ద కాపుగారింట్లోంచి కరివేపాకు మొక్కా, సపోటా మొక్కా తీసుకొచ్చి తన పెరట్లో వేశాడు. ప్రతిరోజూ బడినుంచి వచ్చాక నీళ్లు పోశాడు.

ఆ ఇంటి ఆవరణ అంతటా తన అడుగు లున్నాయి. ఇన్నేళ్ళ తర్వాత మళ్ళీ తన ఇంటిని చూడగానే పులకరింతవల్లనో, కలవరింత వల్లనో— మనసు జలదరించినట్లు అనిపించింది భానుమూర్తికి.

తన ఇంటికి ముందుగానే కరణం గారిల్లు.

భానుమూర్తి అక్కడకు చేరుకునేసరికి — వీధి అరుగుమీద కూర్చుని పళ్ళు తోముకుంటున్న కరణంగారు కనిపించారు. ఆయన ఇప్పుడు బాగా పెద్దవారయ్యారు. జుట్టంతా నెరిసిపోయింది...

ఆయనను భానుమూర్తి ముందుగానే గుర్తించాడు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొ నడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్లలంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు — అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళలంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు.. ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగు తుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అని పద్ద ''ప్రతు''లను — కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము కానీ టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

ఎడం చేతిలో వున్న సంచీని అరుగుమీద పెట్టి —

'నమస్కారమండీ' — అన్నాడు.

ఒక్కసారి భానుమూర్తిని పరిశీలనగా చూశారు కరణంగారు. గుర్తుపట్టలేక—'నువ్వెవరూ ఏం కావాలి ?' — అన్నట్టుగా కళ్ళతోనే ప్రశ్నించారు.

''నేను భానుమూర్తినండీ !... హైదరాబాద్ నుంచి వచ్చాను''—

'నువ్వా... ఎంత పెద్దవాడివయ్యావ్?... రా...రా... !...''—ఉత్సాహంతో పలకరించి — క్షణాలమీద ముఖం కడుక్కోవటం ముగించి లోపలకు నడిచారు... భానుమూర్తి ఆయనను అనుసరించాడు

''ఏమోయ్!...మనరంగనాధంకొడుకొచ్చాడు. త్వరగా కాఫీ పట్టా !''— హాలులో వున్న ఓ కుర్చీ భానుమూర్తికి చూపించి మరో కుర్చీలో ఆయన కూడా కూర్చుంటూ — వంటింట్లో వున్న భార్యకు వినిపించేలా కేక వేశారు కరణంగారు.

''ఏమిటోగా విశేషాలు ? నిన్నుచూసి చాలా కాలమయింది. మీ అక్కా బావా బాగున్నారా?... నువ్వేం చేస్తున్నావ్ ?'' కళ్ళల్లో ఆప్యాయతను కనపరుస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు.

అన్నింటికీ చిరునవ్వుతో సమాధానాలు చెప్పాడు భానుమూర్తి. అంతలోనే రెండు గ్లాసులతో కాఫీ తీసుకొచ్చారు శ్యామలాంబగారు.

''ఏమోయ్... బాగున్నావా ?'' — ఆదరంగా పలకరించారు.

ఆ దంపతుల ఆప్యాయతనూ, ఆదరణనూ చూసిన భానుమూర్తి ముగ్ధుడయ్యాడు.

నిజమే ...

పల్లెటూళ్ళు ఎంత అందంగా వుంటాయో— అక్కడి మనుష్యులు ఎంత అమాయకంగా వుంటారో— వాళ్ళ ఆదరణలు కూడా అంత సహజంగా వుంటాయి. పట్నాల్లోలాగా, బ్రతుకుల్లో కల్తీ వుండదు... నవ్వుల్లో వెలితి వుండదు. ఆదరణల్లో కృత్రిమం కనిపించదు !

''మీ అబ్బాయి ఏం చేస్తున్నాడు ?'' — కాఫీ త్రాగటం ముగించి, కరణంగార్ని ప్రశ్నించాడు భానుమూర్తి.

''నిడదవోలులో వుంటున్నాడు ! ఆంధ్రా బ్యాంకులో పని !''—

''అదృష్టవంతుడు!'' మనసులోనే అనుకున్నాడు భానుమూర్తి.

''నీకు పెళ్ళయిందా ''— శ్యామలాంబగారు అడిగారు.

''మీకు తెలియకుండానే చేసేసుకుంటాననుకున్నారా ?...''— నవ్వేస్తూ అన్నాడు.

ఖాళీ అయిన కాఫీ గ్లాసులు తీసుకుని శ్యామలాంబగారు లోపలకు వెళ్ళిపోయారు.

''ఇల్లు అమ్మకం గురించి మీ బావగారు ఏమన్నారేమిటి ?''— అడిగారు కరణంగారు.

''ఇందులో అనటానికి ఏముందండీ ? ఈ ఊరితో మా అందరికీ ఎలాగా సంబంధాలు తెగిపోయాయి కనుక — అమ్మేయటమే మంచిదన్నారు... అందుకే మీ ఉత్తరం అందగానే పంపించారు నన్ను'' —

''టౌన్లో వుంటున్న షావుకారొకడు కావాలన్నాడు తన కొడుకుచేత ఈ ఊళ్లో కిరాణాకొట్టు పెట్టించాలని చాలా రోజులుగా అనుకుంటున్నాడట... ఈ ఇల్లు అమ్మేస్తే, అవసరమైన రిపేర్లు చేయించుకుని అందులోనే ఓ పక్క కొట్టు పెట్టిస్తాడట !. నేను టౌనుకు వెళ్ళినప్పుడల్లా అడుగుతున్నాడు... నాకూ అలాగే అనిపించింది !. చూసేవాళ్ళూ చేసేవాళ్ళు లేక— అది రానురాను పాడు పడి పోతున్నట్లయిపోతోంది. అయినవాడికి అమ్మేనుకుంటే కొనుక్కునే వాడయినా దాని సంగతి చూసుకుంటాడు కదా అనిపించి ఉత్తరం రాశాను''- కరణంగారి మాటలు శ్రద్ధగా వింటున్నాడు భానుమూర్తి.

''ఏమిటో ! ఇన్నేళ్ళుగా 'ఇది మా ఊరు' అని చెప్పకోటానికి ఇక్కడ ఓ ఇల్లంటూ ఒకటుంది !... ఇకనుంచీ అదికూడా కాకుండా పోతోందనుకుంటే ఎందుకో దిగులుగా వుందండీ''— కొన్ని క్షణాల తరువాత అన్నాడు భానుమూర్తి అతని మాటల్లో దిగులూ, ఆవేదనా ధ్వనించాయి.

''నిజమే మరి !... అయినా మనం ఎక్కడుంటే అదే మన ఊరు !... మనతో మనసు విప్పి ఎవరుమాట్లాడుతారో—వాళ్ళే మనవాళ్ళు!''- అన్నారు కరణంగారు.

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

అప్పటికే గొంతులోకి వచ్చిన దుఃఖం— భానుమూర్తిని మరి మాట్లాడనివ్వలేదు.

''కబుర్లు తర్వాత చెప్పకోవచ్చు కానీ— అతన్ని స్నానానికి లేవమనండి !... వేణ్ణీళ్ళు సిద్ధంగా వున్నాయి'' — వంటింట్లోంచి శ్యామలాంబగారు హెచ్చరించటంతో కరణంగారు కుర్చీలోంచి లేచారు. భానుమూర్తి టవలు తీసుకుని పెరట్లోకి నడిచాడు.

2

భోజనాల దగ్గర కనిపించింది సుధ... ఈ ఏడేళ్ళల్లోనూ కాస్త ఒళ్ళు చేసింది. మరికొంచెం రంగుకూడా వచ్చింది...

''ఏం సుధా ? జ్ఞాపకం వున్నానా ?''— అడిగాడు భానుమూర్తి.

సిగ్గుపడుతూనే తల ఊపింది సుధ...

''అప్పుడప్పుడు మీ గురించి అనుకుంటూనే వుంటామోయ్ ! మేం పేకాట ఆడుకునేటప్పుడు ఎవరైనా 'రాంగ్ షో' చేస్తే మీ నాన్నే గుర్తొస్తాడు నాకు !... మీ నాన్న అంతే !... ఒకటే హడావిడి .. అస్తమానూ రాంగ్‌షోలు చేస్తూండేవాడు. అందుకే రాంగ్‌షో రంగనాధం అని పిలిచే వాళ్ళం మీ నాన్నని !''— పాతరోజుల జ్ఞాపకాల్లోకి చూస్తూ అన్నారు కరణంగారు.

''ఔను నాన్నదంతా ఒకటే హడావిడి... అందుకే అంత హడావిడిగానూ, తమనందర్నీ వదలి వెళ్ళిపోయాడు. తన బ్రతుకుని 'రాంగ్‌షో' చేసేశాడు''— అనుకున్నాడు భానుమూర్తి.

''హైదరాబాదులో సుధకి ఏదైనా సంబంధం చూసి పెడుదూ ?''— విస్తట్లో అన్నం వడ్డిస్తూ శ్యామలాంబగారు అన్నారు.

''హైదరాబాద్ కుర్రాళ్ళు మన పల్లెటూరి సంబంధం చేసుకోవటానికి ఒప్పుకుంటారా నీ పిచ్చిగానీ ?''- ఛలోక్తిగా అన్నారు కరణంగారు.

''అదేమిటండీ అలా అంటారూ ? హైదరాబాద్ కుర్రాళ్ళు ఆకాశంలోంచి ఊడిపడ్డారనుకుంటున్నారా ? అయినా ఘటనంటూ వుండాలి కానీ— హైదరాబాదేమిటి, సుధకోసం ఏ అమెరికా అబ్బాయో రాకపోడు''—

భానుమూర్తి మాటలకు శ్యామలాంబగారు గర్వంగా నవ్వుకున్నారు.

ఆ తరువాత, సుధకోసం సంబంధాలు ఎలా చూస్తున్నదీ, అంతవరకూ చూసి సంబంధాలు ఎందుకు తిరిగి పోయిందీ — టూకీగా వివరించారు కరణంగారు...

అంతకు ముందు రాత్రి బస్సు ప్రయాణంలో నిద్రలేక పోవటం వల్ల భోజనం చేసి — మడత మంచంమీద మేను వాల్చేసరికి నిద్రపట్టేసింది భానుమూర్తికి.

సాయంత్రం అయిదు గంటల వేళ - వీధి గదిలోంచి మాటలు వినిపిస్తూంటే మెలకువ వచ్చింది. పెరట్లోకి వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చాడు.

''ఏమోయ్, జ్ఞాపకం వున్నానా ?'' - అంత వరకూ కరణంగారితో మాట్లాడుతున్న అతను, భానుమూర్తి అక్కడకు రాగానే పలకరింపుగా అడిగాడు...

'నువ్ గోపాలానివి కదూ !''

''ఫరవాలేదు. గుర్తున్నానన్నమాట...''

''ఏం చేస్తున్నావ్ ?'' — అడిగాడు భానుమూర్తి.

''ఏముందీ. కులవృత్తికి సాటిరాదు గువ్వల చెన్నా — అన్నట్టు మనవూరి గుడినే నమ్ముకుని— గుళ్ళో దేవుణ్ణి కొలుస్తున్నాను. మా నాన్న పోతూపోతూ — 'మాయదారి మనుషుల్ని నమ్మేకంటే — మట్టితో చేసిన దేవుడ్ని నమ్ముకున్నా మనసుకింత శాంతినిస్తాడని' చెప్పాడు.'' గోపాలం అలా గలగలా మాట్లాడుతూంటే కరణంగారు నవ్వుకుని -

''పాపం. నారాయణాచార్యులుగారు పోయారు భానూ... అప్పటినుంచీ మనవూరి గోపాలస్వామికి ఈ గోపాలమే ప్రతిరోజూ హారతిచ్చి దీపం పెడుతున్నాడు'' అన్నారు.

సుధ కాఫీ తీసుకొచ్చి ముగ్గురికీ ఇచ్చింది..

కాఫీ తాగిన తర్వాత— గోపాలంతో భానుమూర్తి కూడా ఊళ్ళోకి బయల్దేరాడు.

పొద్దువాలి పోతోంది

నిర్మలంగా వున్న నీలాకాశంలో దూరంగా ఒకటి రెండు చుక్కలు మినుకుమినుకు మంటూ మెరుస్తున్నాయి. అంతవరకూ పొలాల్లో పని చేసిన రైతు జనం అరకల్ని భుజాల మీద పెట్టుకుని తిరిగి వస్తున్నారు

కాలవగట్టుకు ప్రక్కనే వున్న చెరకు తోటకు చేరుకున్నారు ఇద్దరూ ఓ గడ్డివాము దగ్గర కూర్చున్నారు

"మనం చిన్నప్పుడు కాలవలో ఈత కొట్టొచ్చి ఈ తోటలోనే బట్టలు అరబెట్టుకునే వాళ్ళం... గుర్తుందా?" —అడిగాడు గోపాలం.

అవునన్నట్టుగా తల పంకించాడు భానుమూర్తి... కొన్ని క్షణాలు, దూరంగా ఆకాశంలో గుంపులు గుంపులుగా ఎగురుతున్న పక్షుల్ని చూస్తూ వుండి పోయాడు

"నాలుగు రోజులుంటావా?" — గోపాలం అడిగాడు.

"ఏమోమరి! ఇల్లు అమ్మకానికి పెట్టాం! టౌనులో వుంటున్న షావుకారెవరో కొంటానన్నాట్ట! ఎగ్రిమెంట్ల మీద సంతకాలు పెట్టవలసి వుంటుందని కరణంగారు ఉత్తరం రాస్తే వచ్చాను బహుశా నాలుగు రోజులు వుండవలసి వస్తుందేమో"!

"మీదీ అని చెప్పుకోటానికి ఓ ఇల్లంటూ వుంది కనుకనే ఇంతకాలానికైనా ఓ సారి వచ్చావ్..! ఇదికూడా అమ్మేస్తే, ఇంక నువ్ ఈ వూరు రావటమే పడదేమో?"

"నిజమే గోపాలం! కొన్ని కొన్ని అనుబంధాలు ఎంత చిత్రంగా ముడి పడతాయో — మరి కొన్ని బంధాలు అంత విచిత్రంగానూ విడిపోతాయ్..." ఎటో చూస్తూ అన్నాడు భానుమూర్తి

"ఇకలేద్దాం! నేను మళ్ళీ డ్యూటీకి పోవాలిగా!" — కొంతసేపయ్యాక, తానులేచి భానుమూర్తికి చేయి అందించాడు గోపాలం

"డ్యూటీ ఏమిటి?"

"ఏముందీ? స్నానంచేసి మడికట్టుకుని— గుడిలో హాజరు కావాలి! ఆ స్వామిగారికి దీపం వెలిగించి హారతివ్వాలి! వచ్చే భక్తుల్ని ఆశీర్వదించాలి ఇచ్చే దక్షిణలు స్వీకరించాలి... ఇదేగా నా డ్యూటీ!"

"ఓ... అదా! అది డ్యూటీ అని ఎందుకనుకోవాలి? ఈ వంకనైనా ప్రతిరోజూ దైవ దర్శనం చేసుకుంటున్నావ్ దేవుడ్ని స్మరించుకుంటున్నావ్! ఆ అదృష్టం మాత్రం అందరికీ దొరకదూ?"— అన్నాడు భానుమూర్తి గోపాలాన్ని అనుసరించి నడుస్తూ.

"నీకుదేవుడంటే నమ్మకం వుందన్నమాట!... పట్నాల్లో వుండే వారికి దేవుడంటే అంత నమ్మకం వుండదని మానాన్న అంటూండే వారు."

"దేవుడంటే నమ్మకం వున్నా —ఆ దేవుడ్ని చూడటానికి, ఆయనను స్మరించు కోవటానికీ— చాలా మందికి తీరిక దొరకదు అక్కడ కొందరి బ్రతుకులు యాంత్రికమైనవి!... మరి కొందరి జీవితాలు మధురమైనవి!"

మాట్లాడుతూనే ఇద్దరూ గుడి దగ్గరకు వచ్చేశారు

ఆ గుడి ఆవరణలోనే ప్రత్యేకంగా రెండు గదులున్నాయి.. అందులోనే నారాయణాచార్యులు గారుండేవారు ఊళ్ళోని పెద్దలంతా ప్రతి సంక్రాంతికీ — ఒక్కొక్క బస్తా ధాన్యం ఆయనకు ఇవ్వడం ఆనవాయితీ .. అది కాకుండా దక్షిణలు ఇచ్చేవారూ, కానుకలు చదివించే వారూ వుండనే వుంటారు

నారాయణాచార్యులుగారు పోయిన తరువాత— వారబ్బాయి గోపాలమే, ఆ ఆనవాయితీకీ—ఆచారాలకీ వారసుడయ్యాడు...

"గుళ్ళోకి వచ్చి మన గోపాలస్వామిని దర్శించుకోవూ?"— అడిగాడు గోపాలం

"అలాగే! నువ్ స్నానం చేసి రావాలిగా... ఈలోగా నేను ఊరంతా ఓ ప్రదక్షిణం చేసేసి వస్తాను." గోపాలాన్ని అక్కడ వదిలేసి తను చదువుకున్న స్కూలు వైపు నడిచాడు భానుమూర్తి

దారిలో ఒకరిద్దరు తెలిసినవాళ్ళు కనిపించారు కానీ వాళ్ళు తనను గుర్తు పట్టక పోవటం వల్ల— పలకరించటానికి తనూ ఇబ్బంది పడ్డాడు

తను చదువుకున్న స్కూలు ఇప్పుడు చాలా మారిపోయింది. ప్రత్యేకంగా బిల్డింగ్ కట్టటమే కాకుండా—వెనకాల చిన్నతోటను కూడా పెంచుతున్నారు... అందులో రకరకాల పూలమొక్కలున్నాయి. ఆ తోటకు పక్కనే చిన్న ప్లేగ్రౌండు... చుట్టూ తీగలతో కంచె వేశారు.

ఆ స్కూలు పక్కనుంచి వెడితే మరో పాకుగుపాటి వీధి ఆ వీధిలోకూడా భానుమూర్తికి ఒకరిద్దరు స్నేహితులుండేవారు అప్పట్లో... వాళ్ళు ఇప్పుడు ఎక్కడ వుంటున్నారో?...

చీకటి ఛాయలు అప్పటికే బాగా వ్యాపించటం వల్ల — ఆ స్నేహితుల కోసం అక్కడ వాకబుచేసే ప్రయత్నాన్ని విరమించుకుని గుడికి చేరుకున్నాడు.


నూతిదగ్గర కాళ్ళు కడుక్కుని — మండపంలోకి నడిచాడు.

[ఇంకా వుంది]



ప్రిల్డ్ రూపంలో లభించే ఒకే ఒక మిశ్రమ ఎరువు

ప్రిల్ 20:20+



ఆర్. సి. ఎఫ్. మొట్టమొదటిసారిగా మిశ్రమ ఎరువును ప్రిల్డ్ రూపంలో తయారుచేసి రైతులకు అందజేస్తున్నారు. అదే సుఫల ప్రిల్ 20:20 ఈ ఎరువు వల్ల ఎన్నో లాభాలున్నాయి.

- ప్రిల్డ్ రూపంలో ఉన్నందువలన అవసరమైన పరిమాణంలో నత్రజని, ఫాస్ఫరసు ఇందులో వున్నాయి. కాల్షియం, మెగ్నిషియం, సల్ఫరు కూడా తగుపాళ్ళలో వున్నాయి.
- సుఫల ఏ పొలంలోనైనా ఏ పంటకైనా వాడవచ్చు-వరి, పసుపు, పొగాకు, జొన్న, మిరప, పళ్ళు, కూరగాయలు వాణిజ్య పంటలు.
- ఈ ఎరువులలో కల్తీ జరుగుతుందనే భయం అక్కర లేదు. ప్రిల్డ్ రూపంలో మరే ఎరువు తయారు కావడం లేదు. ఈ ప్రిల్స్ బూడిదరంగులో వుంటాయి.
- గాలిలోని తేమను పీల్చుకొని గడ్డ కట్టుకుపోకుండా ప్రతి ప్రిల్‌కి ఒక రకమైన పూత పూయబడుచున్నది. ఆర్. సి. ఎఫ్. సుఫల 15:15:15, ఉజ్వల యూరియాను తయారు చేస్తోంది. భూసార పరీక్షలను కూడా ఉచితంగా చేస్తుంది.

సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు

RCF

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ 500 004

SOBHAGYA

ఇతర ప్రయోజనముల కొరకు రాబోయే అడ్వర్టైజ్‌మెంట్ చూడండి.

ఇష్టం లేకుండా ప్రయాణం చేయవలసిరావటం అంత కష్టం మరేదీ వుండదు. ఈ రోజు ప్రయాణం కావటం నా కిష్టంలేదు. అయితే అమ్మా నాన్నా రాసిన అల్టిమేటమ్ లాంటి ఉత్తరం నన్ను ప్రయాణానికి సిద్ధం చేసింది. ఆఫీసర్‌ని బ్రతిమలాడి రెండు రోజులు సెలవు సంపాదించాను. శని ఆదివారాలు కలుపుకుంటే నాలుగు రోజులు సెలవు.

మధ్యాహ్నమే భోజనం చేయడంవల్ల, ఆఫీను రెండింటికి అయిపోగానే నేరుగా రూమ్‌కి వచ్చి అలాగే అదే రిక్షాలో బయలుదేరి మూడుగంటల బస్సు పట్టేశాను. ఎంత, రెండు గంటల ప్రయాణం — అక్కడనుంచి పదినిమిషాలు నడిస్తే మావూరు. కాలవగట్టంట చెట్లనీడలో నడక అలసిన శరీరానికి విశ్రాంతే యిస్తుంది.

'మీ చేతిలో పత్రిక యిస్తారా ?'

సీరియల్ చదువుదామని స్టాండులో పత్రిక కొన్నాను. పత్రికయితే తెరిచాను కానీ, చదవటం లేదు. సీటు పక్కనున్న వ్యక్తి అది గమనించి అడిగేడు.

'పత్రిక కొని చదివే అలవాటు — ఆ ఆర్థిక స్థాయి మనవాళ్ళకి ఎప్పుడొస్తాయో' అనుకుని యిచ్చేశాను.

బస్సు వేగంగా వెళుతోంది. అది ఫాస్టు పాసింజర్.

ఎందుకో తలెత్తి ముందుకి చూశాను.

నా పక్కవరసలో ఆడవాళ్ళ సీట్లో ఓ అమ్మాయి కూర్చునుంది. సిగముడి వేసింది. ఆ బర్మీస్‌ముడి, ఆ కేశసంపద నా మనస్సుని తక్కున ఆకట్టేసుకున్నాయి.

'ఎంత అందంగా వుంది !' అనుకున్నాను. పాలరాతి శిల్పానికిమల్లే వున్నమెడ, ఆ మెడమీద వున్న ఒంటిపేర బంగారు గొలుసు అందాలతో పోటీ పడుతున్నాయి.

అందమైన వస్తువుల్ని చూడటంలో తప్పు లేదు. ఇది నా ఉద్దేశ్యం కాదు. నా ఫ్రెండ్ శర్మ అభిప్రాయం. నేనెప్పుడూ అతని అభిప్రాయంతో ఏకీభవించలేదు.

కాని వాడి అభిప్రాయాన్ని యివ్వాడు ఒప్పు

ఆకర్షణ వెనుక



రత్నాదేవి సరస్వతి

కోక తప్పలేదు అవును! అందంగావున్న ఆడ పిల్లని ఆరాధనా పూర్వకంగా చూస్తే తప్పేమిటి?

దురుద్దేశ్యం ఎంతమాత్రం లేదు నాలో! అందుకే అలాగే ఆమివైపే చూస్తూ వుండి పోయాను

సుమారు యిరవయ్యేళ్లలోపే వుంటుంది వయస్సు ఆరోగ్యమైన శరీరం అందంగా వుంది బస్సులో యితర్లు గమనిస్తున్నారా లేదా అనేది కూడా గమనించకుండా చూస్తున్నాను

కొద్దిగా తల తిప్పింది ఆ అమ్మాయి. నిండుబుగ్గలు గులాబీ రంగులో! శిల్పి మలిచి నట్టుగా వున్న నాసిక — ఎర్రని పెదాలు, మొనతేలిన గడ్డం! ఒక్కసారి చూస్తే జన్మలో మరిచిపో లేనంత అందం పోతపోశాడు బ్రహ్మ!

నా కళ్లు అయస్కాంతానికి యినుములాగే అతుక్కుపోయాయి ఆమెకే — నా అదృష్టం పండిందేమో! ఎందుకో ఆమె తల తిప్పింది.

కూలింగ్ గ్లాస్ వేసుకుని దర్జాగా ఆఫీసర్ లాగే వుంది! ఎంత ఠీవి! ఎంత దర్పం!

బాపిరాజు బొమ్మను చూసో, విశ్వనాథ నవల చదివో, శేషేన్ గేయం వినో తృప్తిగా నిట్టూర్చి నట్టు నిట్టూర్చేను మ్యూజియంలో వుండే పాలరాతి శిల్పంలా వుంది!

ఇంత అందాన్ని స్వంతం చేసుకున్న ఆ ధన్యుడెవడో— అతన్ని అభినందించాలనిపించింది.

అయినా యిది తెలుగు దేశం! అమెరికా కాదు. అందాన్ని పొగిడితే ఆడవాళ్లే అపార్థం చేసుకుంటారు ఇక భర్త అయిన మగవాడు ఊరుకుంటాడా?

మరోసారి చూశానామెని!

ఆమె మెళ్లో మంగళసూత్రాలు లేవు!

ఎందుకో నా మనస్సు బరువుగా నిట్టూర్చింది నేను దీర్ఘంగా వూపిరి పీల్చుకున్నాను.

బస్సు కుదుపుతో ఆగింది! అంతదనుకా నేను ఆమెని బాగా చూడటానికి అడ్డంగా వున్న ముసలావిడ ఆ స్టేజిలో దిగిపోయింది

'అమ్మయ్య!' అనుకున్నాను

తెరపై అభిమాన నాయిక అందాన్ని ఆరాధనా పూర్వకంగా చూసినట్టు చూస్తున్న నా మనస్సులో ఓ ఊహ హఠాత్తుగా కదిలింది. ఆ ఊహ పాము పిల్లలా జరజర లాడింది.

"నేనీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే!?" అదీ నా మనస్సులో మెదిలిన మధురోహ.

అవును!

నాకేం తక్కువ?

జిల్లా కేంద్రంలో కలెక్టరాఫీసులో డిప్యూటీ తహసీలుదారుగా పనిచేస్తున్నాను ఎం ఏ. పాసయ్యాను ఆస్తి వుంది. మా తాత తండ్రులు సంపాదించిన కీర్తి వుంది. సంప్రదాయం వుంది.

కులం — గిలం నా మాటల్లో విలవ్వు. మతం పెద్ద అడ్డంకి కాదు నాకు—అయినా ఆ అమ్మాయి హిందువేనన్నట్టుగా ముఖాన వున్న నిలువుబొట్టు చెపుతోంది

మరింకేం?

ఎవరో నా మనస్సుని చరిచినట్టైంది.

"మూర్ఖుడా! ఆ అమ్మాయి నీకు నచ్చింది. కులం నీకు అభ్యంతరంకాదు — కానీ నువ్వా అమ్మాయికి నచ్చొద్దూ?" అన్నట్టైంది.

ఉలిక్కిపడ్డాను

అంతలో మళ్లీ నన్ను నేను సమర్థించు కున్నాను.

"పెళ్లి చూపులు యింతకంటే జరుగుతాయా? అసలు నేను యింత హఠాత్తుగా సెలవు పెట్టి బయలుదేరింది అందుకేగా? ఈ అమ్మాయి విషయం చెపితే అమ్మా నాన్నా కూడా కాదనకపోవచ్చు — పోవచ్చేమిటి? కాదనరు. ఎలాగయినా కోడలు యింటికి రావటం వాళ్లకిముఖ్యం— ఈ రెండుమూడేళ్లుగా పెళ్లంటే 'ఊహూ' అంటూ వాయిదా వేస్తున్న నేను ఓ అమ్మాయిని యిష్టపడ్డాను అంటే ఆనందంగా ఆశీర్వదిస్తారు?"

నా ఆలోచనల్లో నేను పెళ్లికొడుకునై పోతున్నాను నా తరువాత అన్నీ సమర్థించుకుంటున్నాను

అంతలో బస్సు ఆగింది. అది జంక్షన్. అక్కడ బస్సు పది నిమిషాలు ఆగుతుంది. కాఫీ తాగొచ్చు

పత్రిక తీసుకున్న పక్కసీటు మనిషిని బ్యాగ్ చూస్తూ వుండమని చెప్పి బస్సు దిగాను.

నేను దిగిన ఓ నిమిషానికి ఆ అమ్మాయి కూడా ఓ నడివయస్సు వ్యక్తితో దిగింది.

ఆమె స్వయంగా దిగలేకపోయింది!

కారణం ఆమె రెండు కాళ్ళూ చచ్చుబడి పోయాయి "ఛీ! భగవంతుడు ఎంత దుర్మార్గుడు!" చేదుతాగిన మనస్సుతో తిట్టుకున్నాను.

ఆవ్యక్తి వీణవున్న పెట్టెని క్రిందికి దింపించి ఆమె దగ్గరికి వచ్చాడు రిక్షావాళ్లు చుట్టూ ముట్టారతన్ని.

నేనూ దగ్గరిగా వెళ్లాను.

"నమస్కారం మేష్టారూ!" అన్నాను.

'నమస్తే!' క్లుప్తంగా అన్నాడావ్యక్తి.

'ఆమెకి కాళ్ళు ఎలా పోయాయో చెపుతారా?'

'ఏమిటి నీ యింటరెస్ట్?' అన్నట్టుగా చూశాడు. ఓ క్షణం ఆగి 'ఈ అమ్మాయి నా కూతురు చంద్రశిల్ప! అద్భుతంగా నాట్యం చేసేది—భువనమోహనంగా నాట్యంచేస్తూ పాడేది ఓసారి మలేరియా వచ్చింది అందం, చందం, చదువు, సంస్కారం, కళాకౌశలం అన్నీ యిచ్చిన భగవంతుడు తనకై తానే కాళ్ళు తీసేసుకున్నాడు. ఆనాటినుంచి నాట్యం మానేసింది! యిలా సంగీత కచ్చేరీలు చేస్తూ వుంది!' భారంగా అన్నాడాయన.

నా మనస్సు విలవిలలాడింది.

'అయ్యో! పాపం!' అన్నాను.

"దేవుడు దయామయుడంటారు!" ఆ వ్యక్తి యింకేదో చెప్పబోయాడు.

నేను అడ్డు తగులుతూ 'అవునండి! అందుకే ఆమెకు ఆ అద్భుతమైన గొంతు, సంగీతంలో ప్రావీణ్యం యిచ్చాడు!' అన్నాను.


ఆయన నిరాశగా నవ్వాడు.

'మీకు అలాగే అనిపిస్తుంది! కాళ్ళు తీసేసుకున్నాడు. ఫరవాలేదు? మరి కళ్లెం వేశాయి బాబూ? అర్ధాంతరంగా చూపు పోవటానికి కారణమేమిటి? నా బిడ్డ ఏం పాపం చేసుకుందని యీ శిక్ష విధించాడు? జీవితంలో అంతో యింతో సుఖ సౌఖ్యాలు అనుభవించిన నా కళ్లు తీసుకో కూడదూ? నా కాళ్లు విరగ్గొట్ట కూడదూ? ఒక్కగానొక్క బిడ్డ యీమె! ఈమె యీ దుస్థితి చూసి మేం ఎలా నిబ్బరంగా వుండగలం? ఇవ్వాడైతే నేను వున్నాను. నా తర్వాత యీమె గతి ఏమిటి?

బాగున్నన్ని రోజులూ వెంటతిరిగిన యువకులు ఒక్కరూ ముందుకి రాలేదు, మూడు ముళ్ళూ వేయటానికి. అది వాళ్ల తప్పనను నేను. నా బిడ్డ దురదృష్టం. అంతే!'

విషయం విన్న నేను నిర్ఘాంతపోయాను. ఎంత భ్రమ! అంతటి సౌందర్యం వెనుక ఎంతటి విషాదం వుంది?

బస్సు హారన్ మ్రోగింది. కండక్టరు ఎక్కేడు. అతనికేమీ సమాధానం చెప్పకుండా నేనూ బస్సు ఎక్కేశాను.




ఆకర్షణ వెనుక

బస్సు కదిలింది నా ఊహలూ కదిలాయి

'ఎంతలో ఎంత మార్పు! కొద్ది నిమిషాల క్రితం ఆమెని పెళ్ళి చేసుకోటానికి నా మనస్సు ఉవ్విళ్ళూరింది ఆ అందగత్తె నా భార్య అయితే చాలనుకున్నాను.

ఇప్పుడు? నా మనస్సులో జాలి వుంది! అంతే!'

నా మనస్సుని విశ్లేషించుకోటానికి నాకే సిగ్గేసింది. ఆలోచనలని పక్కకి నెట్టి పత్రిక అందుకున్నాను చదవటానికి. ●



21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది– డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

ఇప్పుడు ముందుకంటె ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; ఇది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	**21,00,000**
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	
మూలం: రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి	

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు
మరి మీరు?



డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి

వెన్నెల

— సర్వజిత్



ఆ రోజు ....

వెన్నెట్లో గులాబి మొక్కల కుండీల ప్రక్కన కుర్చీ వేసుకుని కూర్చున్నది వసంత.

ముందు కాస్సేపేదైనా నవల చదువుదా మనుకున్నది. రేడియో వింటూ మంచం మీద పడుక్కుందామనీ అనుకున్నది. తీరా ముందున్న వరండాలోకొచ్చి బాల్కనీలోకి చూస్తే పుచ్చ పువ్వుల్లా వెన్నెల మెరిసి పోతున్నది. ఎదురుగా కొండ. కొండ అంచున వెండిముద్దలా పౌర్ణమి చంద్రుడు.

అలా వెన్నెలని చూసాక కాసేపు వెన్నెట్లో కూర్చోవాలనిపించిందామెకి.

అప్పుడప్పుడు వీచే గాలి తెరకి కదిలే కొబ్బరాకులు. ఆ వెనుక చంద్రుడు.

తను ఈ వూరొచ్చి మూడేళ్ళు గడిచాయి కానీ. ప్రక్కవాటా సావిత్రమ్మ గారూ, క్రింద రెండు వాటాల్లో ఒకవాటా అరవావిడ, మరోవాటా ముస్లింలు తప్ప ఆ వీధిలో మరెవరూ తనకి పరిచయం కాక పోవడం వసంతకి చికాగ్గా అనిపించింది. ఈ విషయంలో ఆమెను వాళ్ళమ్మ తరచు తిడుతుంటుంది కూడా.

ఈ కాలం పిల్లల్లాగా తనెప్పుడూ చలాకీగా వుండదనీ, పుస్తకాలూ రేడియో తప్ప వీధి ముఖం చూడదనీ ... "అయినా ఇప్పట్నుంచీ ముభావం, పెద్దరికపు లక్షణాలూ వచ్చేస్తే ఎలానే" అంటూ వుంటుందావిడ. బజారు పనులు, ఆఖరికి వసంతకి కావల్సిన సామాన్లు కూడా ఆవిడే సమకూరుస్తుంటుంది.

ఇంత ముహమాటీ, బుద్ధదేవతా అయిన తన కూతురు నల్గురిలోకి వెళ్ళి ఉద్యోగం ఎలా చెయ్యగల్గుతోందో అన్నది కూడా ఆవిడ తరచు ఆలోచిస్తుంటుంది. అంత మాత్రంచేత వసంత తెలివితక్కువ పిల్లేం కాదు. ఫస్టుక్లాసులో డిగ్రీ పాసయ్యింది. ఇంటర్వ్యూలో వాళ్ళని అదరగొట్టేసి, రికమండేషన్ లేకుండా వుద్యోగం సంపాదించుకున్నది.

నిజానికి వసంత పేరుకు తగ్గట్టు వసంతంలానే వుంటుంది.

పెద్ద జడ, విశాలమైన నేత్రాలు, ఎర్రటి నాజూకైన శరీరం, గుండ్రమూ కోలా కాని అందమైన ముఖం ... ఇలా నవలా నాయికలా ముచ్చటగా వుంటుంది. అయితేనేం తన కూతురు ఎప్పుడూ సీరియస్‌గా వుంటుందని వాళ్ళమ్మ ఆందోళన చెందుతుంటుంది.

కానీ వసంత చలాకీతనం హద్దు మీరనిది. సింపుల్‌గా వుంటుంది. పెద్ద ఎవరితోటీ పరిచయాలు పెట్టుకోదు.

వసంత అలా వెన్నెట్లో రేడియో పెట్టుకొని వింటూ ప్రశాంతగా కూర్చున్నందుకు లోపల గడపనానుకొని కూర్చుని భగవద్గీత చదువుకుంటున్న వాళ్ళమ్మకి నవ్వొచ్చింది. ఆతర్వాత కించిత్ బాధా కల్గింది. ఉద్యోగం మాన్పించేసి పెళ్ళిచేసి కాపురానికి పంపిస్తే కూతురిలో ఏమైనా మార్పొస్తుందేమోననుకున్న దావిడ. కానీ వసంత ఆవిడ మాట పడనివ్వలేదు. ఆలోచించగా వసంత కోరికా ఒకందుకు మంచిగా తోచింది. ఆఫీసు వగైరా వాతావరణంలోనైనా వసంతలో ఈ మితభాషిత్వం కరిగి పోతుందనుకున్న దావిడ. అలా వుద్యోగంలో చేరిన సంవత్సరానికి ఈ వూరు బదిలీ అవడం, ఈ వూరొచ్చి సుమారు మూడేళ్ళు గడచి పోవడం, అవిడైతే ఆ చుట్టుప్రక్కల వాళ్ళని పరిచయం చేసుకోగల్గింది గానీ వసంతలో మార్పు లేదు.

అసలు తనెందుకిలా ముభావంగా, ఏకాంతంగా వుండిపోతున్నాడు?... ఈ ప్రశ్న వసంత చాలా సార్లు వేసుకొని జవాబుగా నవ్వుకున్నది.

ఆరోజు కూడా అలా వెన్నెట్లో కూర్చున్న రెండు క్షణాలకి అదే ప్రశ్నవేసుకున్నది.

తన ప్రవర్తన మీద తనకేమీ ఆశ్చర్యం కానీ అనాలోచితం కానీ అనిపించలేదు. ఆ మాటకొస్తే ఆఫీసులో తను అందరితోటీ మాట్లాడుతుంది. తరచు వాళ్ళు వేసే జోకులకి నవ్వుతుంది. ఆఫీసులో నౌఖరు తనదగ్గర తను ఇంటి పరిస్థితులు చెప్పుకుంటుంటారు. తను వాళ్ళకి అర్ధా, రూపాయి సాయం చేస్తుంటుంది.

హెడ్ వెంకట్రావు ఏభై ఏళ్ళవాడు. ఆరుగురు సంతానానికి తండ్రి. ఆయనా అప్పుడప్పుడు తన బాధలు గాధలు చెప్పుకుంటుంటాడు.

'మిస్ వసంతా' అంటూ పలుకరించే జల్సాపురుషుడు రవికుమార్ తనతో వీలు చిక్కినప్పుడల్లా సినిమా కబుర్లు చెబుతుంటాడు. అలాగే సారధి రాజకీయాల గురించి, శ్రీనివాసరావు ఆఫీసులు, డి. ఏ. లు, ఇంక్రిమెంట్ల గురించి అనర్గళంగా చెబుతుంటారు. వాళ్ళిద్దరూ తనతో అంత ఫ్రీగా మాట్లాడేస్తుంటారు. అంటే తను వాళ్ళందరితో ఫ్రీగా వుంటున్నందుకే గదా! పోతే ఆఫీసులో భానుమూర్తి మాత్రం అందరితోటీ లొడ లొడా వాగే మనిషి కాదు. ఖచ్చితంగా ఆఫీసు టైముకొచ్చి సిన్సియర్‌గా పని చేసే మనిషి. నిజానికి అందరూ తనని చూసి ఫోజులు కొడుతూ, సిల్లీ పనులు చేస్తుంటే అతను మాత్రం మౌనంగా తన పని చేసుకుంటూంటాడు. బహుశా అతనిలోనూ తన ముభావం, మితభాషిత్వం వున్నాయేమో!

ఆ వూహకి నవ్వుకున్నది వసంత.

ఓసారి బజార్లో పుస్తకాల షాపులో కనుపించాడు భానుమూర్తి. సింపిల్‌గా చిరునవ్వు నవ్వాడు. 'హలో' అన్నాడు అంతే. తర్వాత కృష్ణశాస్త్రి గేయాల పుస్తకం కొనుక్కొని వెళ్ళిపోయాడు. ఆ కవిత్వం అంటే అతనికి ఇష్టం అని వివరాలు చెప్పనక్కర్లేకుండానే అర్థమయ్యింది వసంతకి.

భానుమూర్తి సింపుల్‌గా వున్నా మోడరన్‌గానే వుంటాడు. తూచి తూచి మాట్లాడతాడు. ఆ నవ్వు అతని ముఖం మీద ఎప్పుడూ వుంటుంది. అది అతనికున్న సహజాలంకారం.

మరోసారి భానుమూర్తి సినిమా హాల్లో కనిపించాడు వసంతకి. 'హలో' అంటూ అదే చిరునవ్వుతో పలుకరించాడు.

"ఒక్కరే వచ్చారా? మీ శ్రీమతిగార్ని కూడా తీసుకొచ్చారా?" అడిగింది వసంత.

"ఊహూ. ఒక్కణ్ణే వచ్చాను." అన్నాడు భానుమూర్తి. తర్వాత చివరి సీట్లలోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఈ సంఘటన జరిగిన నాలుగైదు రోజులకి కాబోలు అటెండరు గోవిందరాజులు ఏదో మాటల్లో చెబితే తెలిసిందామెకి, భానుమూర్తికి అసలు పెళ్ళే కాలేదని. ఆమె చాలా ఆశ్చర్యపడింది. 'అతనికి ముప్పై యేళ్ళు పైనే వుంటాయి. అతనికెన్నేళ్ళుంటే తనకేవిటి కానీ సినిమా హాల్లో ఒక్కణ్ణే వచ్చానని చెప్పకపోతే పెళ్ళికాలేదని చెబితే ఏంపోయింది' అనుకుని విసుక్కున్నది వసంత. ఆ మాట అతని ముఖం మీదనే అడిగేసెయ్యాలన్నంత కోపంగా సీట్లోంచి లేచి భానుమూర్తి దగ్గరకెళ్ళింది. 'ఏం' అన్నట్లు వసంతకేసి చూసాడు భానుమూర్తి. "మీకు పెళ్ళికాకపోతే కాలేదని చెప్పొచ్చుగా! ఒక్కణ్ణే వచ్చానని చెప్పి నను

పూర్ని చేసారెందుకు.'' అనడిగింది.

క్షణం ఏమీ మాట్లాడ లేదు భాను మూర్తి. అదే చిరునవ్వుతో ఆమె ముఖం లోకి చూసాడు.

''మీ ప్రశ్నకి సమాధానం చెప్పాలంటే ఇక్కడ ఆఫీసులో బావుండదు సాయంత్రం ఆఫీసయ్యాక ఓ పావుగంట నా కోసం వినియోగించండి. చెబుతాను.'' అన్నాడు నెమ్మదిగా. వసంత తన సీట్లోకొచ్చేసింది. మరు క్షణం ఆమె చాలా ఊహించింది ...

'అతనేమైనా ప్రేమకథ చెబుతాడేమో! భగ్నప్రేమికుడేమో! ఏమైనా త్యాగం చేసాడేమో...' ఇలా ఏమో ఏమోలు ఆమె చాలా ఊహించింది.

సాయంత్రం ఆఫీసయ్యాక అతనితో రెండు ఫర్లాంగులు నడిచింది.

''ఈ హోటల్లో కాఫీ చాలాబావుంటుంది. మీకభ్యంతరం లేకపోతే ఇక్కడ కాఫీ తీసుకుందాం.'' అన్నాడు భానుమూర్తి ఓ హోటల్ ముందు.

''ఓకే...'' అన్నది వసంత.

కాఫీ తీసుకుని హోటల్ బయటకొచ్చి కనుపించే పార్క్ లోకి దారి తీసాడు భానుమూర్తి. అలా అతనితో వెళ్ళడానికి వసంత కొంతసేపు సంకోచించింది. బిడియపడింది ఇలా ఒక మగడి వెంట హోటల్‌కి, పార్క్‌కీ వెళ్ళటం ఇదే మొదటిసారి ఆమెకి.

అతన్ననుసరించి, అతనికెదురుగా లాన్ లో కూర్చున్నాక అతని ముఖంలోకి ఓసారి చూచి తర్వాత గాలికి ఊగుతున్న అశోక వృక్షాల వైపు దృష్టి పోనిచ్చింది వసంత

''చూడండి. మిమ్మల్ని పూల్ చేద్దామన్న ఆలోచనా, అవసరం నాకు లేవు. అఫ్‌కోర్స్ ...నాకు పెళ్ళికాలేదని చెప్పొచ్చు'' అని ఆమెకేసి చూచాడు. సంధ్యకాంతిలో ఆమె ముఖం అందంగా మెరుస్తున్నది. బొమముడిచిన ఆమె నుదురు, గాలికి ఎగిరి ముఖంమీద పడుతున్న ముంగురులు. క్షణం పాటు ఆమెను అలా చూసి ..

''ఇదివరలో చాలామందికి పెళ్ళి కాలేదనే చెబుతూ వచ్చాను అదేమిటయ్యా ఇంకా పెళ్ళి చేసుకోలేదూ! బెండకాయ ముదిరి, బ్రహ్మచారి ముదిరినా ఎందుకూ పనికి రావంటారు ఇంతకీ ఎవర్నైనా ప్రేమించావా? కొంపదీసి భగ్న ప్రేమికుడివా, లేకపోతే కథల్లోలా ఏమైనా త్యాగం చేసావా... ఇలా ఒక్కొక్కరూ ఒక్కో ఉపన్యాసం చెప్పేస్తూ నన్ను విసుగెత్తించారు. బహుశా మీరూ అలానే ఊహించి వుంటారు..'' తప్పు చేసిన దొంగలా ముఖం దించుకున్నది వసంత.

''ఎందుకూ, ఏమిటి అంటేనా కేం అదీ ప్రత్యేకమైన కారణం లేదు కానీ పెళ్ళి చేసుకోవాలని నాకనిపించలేదు అఫ్‌కోర్స్ నాకు ముప్పై ఐదేళ్ళు. నేనెవర్నీ ప్రేమించలేదు. ఎవరిచేత ప్రేమించబడనూ లేదు. నాకేమీ ఆర్థిక ఇబ్బందులూ లేవు. జీవితానికి పెళ్ళే ముఖ్యం కాదన్నది నా అభిప్రాయం. ఇంతకీ

చివరిగా చెప్పేదేమిటంటే మీరు కూడా అలాంటి ఉపన్యాసం ఏదైనా ఇచ్చేస్తారేమోనని నేను బ్రహ్మచారిఫూల్ నని చెప్పలేదు.''

''అయాం...''

''నో నో మీరు సారీ చెప్పొద్దు. చెప్పడం నా అభిమతం కాదు కూడా. పదండి మీ టైము చాలా తీసుకున్నాను.'' అంటూ లేచాడు భానుమూర్తి.

ఇద్దరూ ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు

ఆ సంఘటన జరిగిన తర్వాత సాయంత్రం ఆఫీసు వదిలిపెట్టాక ఆఫీసు విషయాలు మాట్లాడుకుంటూ మళ్ళీ అదే హోటల్ దాకా వచ్చింది వసంత భానుమూర్తితో. అతని కోర్కె మీద హోటల్లో కాఫీ తీసుకున్నాక అదే పార్కుకి అతను దారితీస్తే కాదనలేక కూడా వెళిందామె

పార్కుల గురించి మాట్లాడుతూ కవిత్వం మీదకి, అలా కృష్ణశాస్త్రి గేయాల మీదకీ చర్చ సాగింది వాళ్ళిద్దరి మధ్య. మామ్, క్రిస్టి, చెహోవ్ రచనల్ని, వాళ్ల కథా సంవిధానం గురించి అతను ఉత్సాహంగా చెప్పాడు. ఆమె కుతూహలంగా విన్నది. మధ్యలో రాజకీయాలు, ఆఫీసు గొడవలు, స్వంత విషయాలు అలా కలగూరగంపలా వాళ్ళ మాటలు సాగాయి.

''అప్పుడప్పుడు మిత్రులు అంటూంటారు, లక్షచెప్పు మారు చెప్పు జీవితం పంచుకునేందుకు ఓ తోడు లేకపోతే ఇవన్నీ నిష్ప్రయోజనమేనోయ్! అని. ఏమో నాకు మాత్రం అలా అనిపించదు.'' అన్నాడు భానుమూర్తి.

''మీకనిపించకపోవచ్చు. కానీ పెళ్ళి లేకుండా ఒంటరిగా మోడులా వుండిపోతే, ఆ మనిషి తన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఇంత జీవితం వేస్టయిందని బాధపడకుండా వుండలేడు. అప్పుడు ఆ బాధ నరకం కంటె ఎక్కువగా వుంటుందనుకుంటాను నేను. తన సుఖాన్ని పంచుకునే మనిషి కావాలి. తన బాధని పంచుకునే ఒక తోడు కావాలి. తన ఆనందాన్ని...ఇలా తనలో ప్రతి భావాన్నీ పంచుకునే తోడు కావాలి. ఆ తోడు లేనప్పుడు సంపాదనా, ఇల్లు, బవబంధాలు ఇవన్నీ ఎందుకు?'' అన్నది వసంత.

అతను మాట్లాడలేదు. నిశ్శబ్దంగా వుండిపోయాడు. కొద్ది క్షణాలయిన తర్వాత ఇద్దరూ లేచారు.

ఇంటికొచ్చాక వసంత చాలా సేపు ఆలోచించింది ఎప్పుడూ లేనిది మితభాషిగా, జడ పదార్థంలా వుండే తను అంత ఆవేశంగా, అంత సూటిగా భానుమూర్తితో ఎలా మాట్లాడ గలిగిందాని ఫర్వాలేదు — తనూ మాట్లాడగల్గుతూన్నది చర్చించగల్గుతూన్నది...

మరి అమ్మ తనని అలా అంటుందేందుకని తను మైల్డ్‌గా కూర్చుంటూన్నానని అమ్మ భయం. ఇరుగు పొరుగు వాడవాళ్ళతో పరిచయాలు పెంచుకోమంటుంది అమ్మ. కూర తాలింపు గురించి, వడియాలగురించి, లేకపోతే సినిమా కబుర్లు తప్ప వాళ్ళేం మాట్లాడుతారు గనుక. అలాంటి విషయాలు తనకి నచ్చవ్. శరత్ సాహిత్యం మీదనో, వర్డ్స్‌వర్త్ పొయిట్రీ గురించో మాట్లాడితే ఫర్వాలేదు. కానీ పోసికోలు కబురంటె తనకి తలనొప్పి... ఆలోచిస్తున్నది వసంత

అప్పటికి చంద్రుడు కొబ్బరాకులు దాటి బాగా పైకి వచ్చాడు. వెన్నెల ఇంకా తెల్లగా, చల్లగా వుంది. ''మిస్ వసంతా'' అన్న పిలుపుకి అరమోడ్పు కన్నులతో ఆకుల్నీ, ఆపైన చంద్రుణ్ణి చూస్తున్న వసంత ఉలికిపడింది. ఎదురుగా భానుమూర్తి.

ఆమె కంగారు పడింది క్షణం పాటు తను అలా రావడం, పైగా రాత్రివేళ. ఆమెకి ఏదోగా అనిపించింది. గబుక్కున లేచి, కుర్చీ చూపించి కూర్చోమని చెప్పింది. తర్వాత తనూ కుర్చీ తెచ్చుకుని కూర్చున్నది.

''వెన్నెలనీ, చల్లదనాన్నీ ఆస్వాదిస్తున్నారా?'' అన్నాడు భానుమూర్తి. ఆమె నవ్వింది, పలువరుస కనిపించీ కనిపించనట్లు.

''ఈ టైములో వచ్చి, మిమ్మల్ని కాస్త గాబరా పెట్టినట్లున్నాను'' అన్నాడతను.

''అబ్బె...'' అంతకు మించి ఏమీ అనలేదామె.

''మీతో ఒక విషయం మాట్లాడదామని వచ్చాను... ఏ వుపోద్ఘాతం లేకుండా చెప్తేస్తున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే... మిమ్మల్ని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను...''

ఆ మాటకి వెనుక నుంచి ఎవరో ఒక్కసారిగా జడిపించినట్లు గగుర్పడిందామె.

''అఫ్‌కోర్స్ మీకీ విషయం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కంగారు పుట్టిస్తుంది. నేను మాత్రం చాలా తాపీగా ఆలోచించుకున్నాను. మీరూ ఆలోచించుకుని ఏ నిర్ణయం నాకు తెలియజెయ్యండి'' అన్నాడు శాంతంగా.

డిగ్నిఫైడ్‌గా వుండే భానుమూర్తి.

తనలో వున్న సాహిత్యాభిరుచి గల్గిన మనిషి

సింపిల్ నెస్సూ తనలాగే మితభాషి.

అందమైన చిరునవ్వు. సిగరెట్ కూడా కాల్చడు. చౌకబారు వేషాలు వెయ్యడు...

వసంత మనస్సులో చలనం కల్గింది. ఆలోచనా తరంగాలు గిరగిర్రాడుతున్నాయి.

సోవియట్ మహిళల అద్భుత విజయాలు

1980 లో రష్యన్ ఫెడరేషన్ స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికలలో పురుషుల కంటే స్త్రీలు అధికంగా ఎన్నికయ్యారు. సోవియట్ ఎన్నికల చరితలో ఇలా జరగడం యిదే తొలి పర్యాయం.

రష్యన్ ఫెడరేషన్ పదిహేను సోవియట్ రిపబ్లిక్కులలో ఒక్కటి మాత్రమే గవచ్చు. కానీ ఈ వార్తకు గొప్ప ప్రాముఖ్యత వుంది మొదటి అంశమేమంటే, అది సోవియట్ జనాభాలో సగభాగానికి పైగా నివశిస్తూ వున్న అతి పెద్ద రిపబ్లిక్. రెండవ విషయం, ఇతర రిపబ్లిక్‌లు గూడా యీ విజయానికి ఎంతో దూరం లేకపోవడం. ఇతర రిపబ్లిక్కుల స్థానికసంస్థల ప్రతినిధులలో సైతం దాదాపు సగభాగం వంది మహిళలు ఎన్నికయ్యారు.

''శ్రామిక మహిళలు పోషిస్తు పరిశ్రమల పాలనలోనూ, రాజ్యపరిపాలనలోనూ అదికాధిక పాత్ర వహించాలి. పరిపాలనలో పాత్ర వహించడం ద్వారా మహిళలు త్వరిత గతిని నేర్చుకుంటారు పురుషులను అందుకుంటారు'' అని 1920 లో లెనిన్ రాశారు.

పాడవే తీయగ

పాడవే తీయగ
పాడవే హాయిగ
ఓ కోయిలా
తెలిమబ్బు తేరుపై
అల్లదిగో జాబిల్లి
కోనేటి అలలపై
ఇల్లిదిగో కలువమ్మ
ప్రకృతిని తిలకించి
మధుర గీతమ్మొకటి
పాడవే హాయిగ
పాడవే తీయగ
గాయకులు వినినంత
గళము సవరిస్తారు
కవిరాజు లవినంత
కలము చేపడతారు
నీ మధుర గానమ్ము
గాలిలో పయనించి
ఏటి తరగల తోటి
ఊసులాడుటకు
పాడవే హాయిగ
పాడవే తీయగ

- యర్రా కళ్యాణీ సూర్యారావ్

వెన్నెల

"మీరింకా నిశ్చయించుకోలేదను కుంటాను. స్థిమితంగా ఆలోచించి చెప్పండి. మీ నుంచి నాకు అనుకూలమైన నిర్ణయం వస్తుందనుకుంటాను. ముందు మనం ఒకళ్ళ కొకళ్ళం నచ్చుకుంటే ఆ తర్వాత పెద్దలు పద్ధతుల ప్రకారం కొస్తారు." అంటూ లేచాడు భానుమూర్తి. ఆమె కూడా లేచి నిల్చున్నది. 'వస్తాను' అని చిరునవ్వుతో చెప్పేసి మెట్లు దిగాడు. పిట్టగోడ దాకా వెళ్ళి వెళుతున్న అతన్ని చూస్తున్న వసంత అతన్ని వెనక్కిపిలిచి వెంటనే తన నిర్ణయం చెప్పెయ్యాలనుకున్నది. కానీ అంత తొందర్లోనే చెప్పేస్తే ఎలా; మర్నాడు మళ్ళీ అతను అడగాలి సిగ్గుపడుతూ తను చెప్పాలి అనుకుంటూ ఇందాకట్నుంచీ తామిద్దర్నీ అయోమయంగా చూస్తున్న తల్లి దగ్గరకొచ్చి ఆవిడ గుండెల్లో గువ్వలా ఆనందంగా వదిగిపోయిందామె.



పాపాయికి అతి ఉత్తమమైనవి తల్లిపాలు

పాపాయికి చనుబాలు ఎందుకు ఉత్తమమైనవి

తల్లి పాలు పరిశుభ్రమైనవి, సూక్ష్మజీవులు లేనివి, పసి బిడ్డ జీర్ణ శక్తికి నూటికి నూరు పాళ్లూ అనువైనవి. వివిధ రోగాల పట్ల తల్లికి వుండే రోగ నిరోధక శక్తి చనుబాల ద్వారా బిడ్డకు లభించటమే కాక, పాపాయి తల్లి ప్రేమనూ, రక్షణనూ కూడా అనుభూతి చెందుతాడు. అతడికి కడుపుకు సంబంధించిన బాధలూ, చర్మం పొక్కులు లేవడమూ కూడా సాధారణంగా రావు.

పాపాయికి చనుబాలు ఇవ్వడం తల్లి! కూడా ఉత్తమమే

తల్లి చనుబాలు ఇస్తే, పాపాయికి సరియైన వెచ్చదనంలో పాలు లభిస్తాయి. చనుబాలు ఇవ్వడం తల్లి గర్భాశయం, రొమ్ములూ మళ్లీ తమ మామూలు ప్రమాణాన్ని పొందటానికి తోడ్పడుతుంది.

3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయి యొక్క పెరుగుతున్న పోషక అవసరాలు తీర్చేందుకు అతడి ఆహారాన్ని మార్చాలి. 3 నెలలు నిండాక, పోషణ ఇచ్చేవీ, తేలికైనవీ, పుష్కలంగా ఐరన్ కలిగి ఉన్నవీ అయిన ఘన ఆహారాలను డాక్టర్లు సిఫార్సు చేస్తారు.

డాక్టర్లు ఫారెక్స్‌ని ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆహారం ఫారెక్స్. మీ పాపాయి సున్నితమైన జీర్ణ శక్తికి అనువుగా వుండేటట్లు ముందే పచనం చేయబడింది. ఫారెక్స్‌లో ఉన్నాయి—సత్వర పెరుగుదలకు ప్రొటీన్లు; శక్తి కోసం కార్బో హైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు; దృఢమైన ఎముకలు, గట్టి పళ్ల కోసం కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు. ఫారెక్స్‌లో పుష్కలంగా ఐరన్ కూడా ఉంది. అందుకే, పాపాయి సంపూర్ణమైన పెరుగుదల కోసం ఆదర్శవంతమైన ఘన ఆహారం ఫారెక్స్.



ఉచితం! "పాపాయి మొదటి ఏడాది పుస్తకం."
కొత్తగా తల్లులైన వారు పిల్లల పట్ల తీసుకోవలసిన శ్రద్ధ గురించి సులభ రీతిలో వివరిస్తుంది. మీ ప్ర కోసం ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

పి.ఒ. బాక్స్ నం. 19119, (FAR 15B),
బొంబాయి 400 025.

డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్
సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

CASGLF-8-244 Tel

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఆర్. జి. ఆర్. — పెదతిప్పసముద్రం

తల్లి కడుపుచూస్తే, భార్య జేబు చూస్తుంది. ఇద్దరూ స్త్రీలే -ఎంతతేడా? ఎందుకీ వ్యత్యాసం?

బాగుంది. భార్యకీ, తల్లికి తేడాలేదా! అయినా ఏం పోయింది? బాధ్యతలు పంచుకుంటున్నారనుకోవాలి.

సి హెచ్ ఆర్. — అమలాపురం

మీరు మాటలు రాసిన మొదటి చిత్రంపేరేమిటి?

అభిమానవతి!

ఎస్. కె. ఆర్ — సికింద్రాబాదు

తరగని సంపద కోరుకోవడం తప్పా?

అని ఎవరంటారు. అయితే, తరగని సంపద తరగని కోరికల్లాగే చాలా మందిని నాశనంచేస్తుంది.

ఎమ్. ఎమ్. కె. బాబిన (ఎమ్. పి)

పత్రికలన్నీ చదువుతాను. ఏమీ తోచనప్పుడు కథలు కూడా రాస్తాను. కాని ఆయా పత్రికలకు పంపుదామంటే ఎడిటర్ల కులగోత్రాలు తెలియవు.

ఎడిటర్లకి రచయితల కులగోత్రాలతో పని లేకపోతే, రచయితకీ వారి కులగోత్రాలు అనవసరం. ఇక చిరునామా అంటారా? ప్రతి పత్రికా ఓసారి చూడండి చివర ఇంప్రింట్ ఉంటుంది. అది వాళ్ల చిరునామా.

ఎమ్. ఆర్. వి. ఎస్. ఎమ్ — పెనుగొండ

స్వాముల్ని యువకులు దుమ్మెత్తిపోస్తారు ఎందుకు?

ఎందుకంటే—వారి మనస్సులో ఊహలు పైకి ఎవరైనా అంటే భరించలేరు.

మీరు భగవంతుడ్ని నమ్ముతారా?

నమ్ముతాను ఏ బాబానో ఏ అమ్మనో నమ్మడంకంటె యిది మెరుగుకదా.

కె. జి. బి. — పాలకొండ

మగవాడు తను ఎలా ఉన్నా భార్య అందంగా ఉండాలని కోరుకుంటాడని మీరిచ్చిన సమాధానం శ్రీ ఆరుద్రకు కూడా వర్తిస్తుందా?

వెసుగ్గాను! అయితే ఒక్కటి తావలచింది రంభ అనుకునే అమాయకుడు మగవాడు! అది చెప్పడం మరిచాను!

ఆర్. ఎస్. ఎల్ — ఒంగోలు

భూమిని, నదులను స్త్రీతో పోల్చుతారు గాని పురుషులతో పోల్చరు. అతనికి హక్కు లేదా? స్త్రీలాగే అవీ జీవితాలను పండిస్తాయి.

పురుషుడికీ వుంది హక్కు— వంట తినడానికి, పాటుపడ్డానికి.

కె. ఏ. హైదరాబాదు

దురదృష్టాలని ఎదుర్కొనాలంటే డబ్బు ముఖ్యమా? ధైర్యం ముఖ్యమా?

నిబ్బరమైన గుండె ఉంటే దురదృష్టాలు కాలుకింద నల్గిపోతాయి. ధైర్యంగా ఉండడమే ముఖ్యం.

●

హైదరాబాద్ నోట్ బుక్

శ్రీ రాంభట్ల ప్రసంగం :

ప్రముఖ కవి, కళాకారుడు, పత్రికా రచయిత శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి ఏప్రిల్ 23న ప్రాకృత్ ఎకాడమీ సమావేశంలో ప్రాకృతం—ప్రజల చరిత్ర అనే విషయమై ప్రసంగిస్తూ, భారత చరిత్ర పైన, చారిత్రకాధారాలపైన కొత్త వెలుగులు ప్రసరింపజేశారు. భారత జాతి చరిత్ర బైకాల్ సరస్సు నుంచి ప్రారంభమైందని, బైకాల్ సరస్సే వైఖానస సరస్సు అని అన్నారు. భారత చరిత్రకు ఐదు ప్రస్థానాలున్నవి. మొదటి ప్రస్థానం బైకాల్ సరస్సు. రెండవది కాస్పియాన్—కశ్యప — సముద్ర తీరం. మూడవది పశ్చిమాసియా. నాల్గవది సుమేరియా—అస్సీరియా. ఐదవది ఇండో ఈరానియన్ ఈ ఐదు ప్రస్థానాలు పూర్తిగా పరిశీలించనిదే భారత జాతి సమగ్ర చరిత్ర రూపొందదని ఆయన అన్నారు. పురాతత్త్వ శాస్త్రాలను శ్రీ రాంభట్ల కొత్త రకంగా వింగడించి పరిశీలించారు, స్థల పురాతత్త్వం, జల పురాతత్త్వం, భాషా పురాతత్త్వం, సాహిత్య పురాతత్త్వం, సాంఘిక పురాతత్త్వం— అని పురాతత్త్వాన్ని మనం ఐదు విభాగాలుగా విభజించుకోవాలి. కేవలం నేటి పురాతత్త్వజ్ఞుల పద్ధతి చాలదు. భాషా సాహిత్య పురా శాస్త్రాల వల్ల చాలా విషయాలు తెలుస్తాయి. అస్సీరియా భాషలో పురం అంటే వూరు, అగం అంటే పట్టణం. సంగ అంటే పురోహితుడు, పవిత్రుడు. తమిళంలోని అగ్గురు సాహిత్యాలకు సంబంధం ఉందేమో చూడాలి సంగమ సాహిత్యమంటే సామూహిక సాహిత్యమని కాక, పవిత్ర సాహిత్యమని అయి ఉంటుంది. ఆర్మీనియాలో గత్సు సిన్నా అంటే అతిథి. అతిథి వచ్చినప్పుడు గోవును చంపి పెట్టేవారు. గొవెష్నా, గవేష్ట, గ్యెయస్ట్ [గెస్ట్] అని జర్మనీ, ఆంగ్ల భాషలలోని పదాలన్నీ గోవుకు సంబంధించినవే. సంస్కృతంలో గోఘ్నపదం ఉండనే ఉంది. గ్రీస్‌లో బపుథెస్ అంటే గోవుల అధిపతి. ఎద్దుపైన ఎక్కిన వారి విగ్రహాలు ఉన్నాయి. ఘాతేశుడు ఈ పదానికి దగ్గర కావచ్చు. బ్—భూ అంటే పశుపతే కావచ్చు. అథర్వవేదంలో అసుర గాయత్రి, ఆర్ష గాయత్రి అనే రెండు రకాల గాయత్రీ మంత్రం ఉంది. వితథ అంటే సంఘం, సదా, సమాజం, పురుష సూక్తం ఒకానొక సమాజానికి ప్రతీక. దానికి స్పోక్స్‌మన్ ఒక కులం, పునాది మరొకటి. ఇప్పటికి కొన్ని సంఘాలలో ఉపనియన్ స్పోక్స్‌మన్ ఉన్నారు. వేదంలో విధవలు లేరు. విధవలను మ్రుండనం చేయించడం ఆగ్నేయాసియాలోని అనాది జాతులలో ఉంది. అది క్రమంగా ఆర్యాచారాలలో చేరి ఉంటుంది. పైశాచీ భాష దార్దిక్ జాతుల భాషలో ఒకటి. అది ప్రాచీన కాశ్మీర భాష కావచ్చును. గుణాఢ్యుడు బృహత్కథను ప్రాచీన కాశ్మీర్‌లో వ్రాశాడు. నేడున్నవన్నీ దాని అనువాదాలు, దానిలో పెక్కు సాంఘికాచారాలు భద్రపరచారు. ఆగ్నేయాసియాలోని కొన్ని తెగలలో ప్రజనన తంత్రంలో భాగం వృక్షపూజ, గద్దల పూజ. దానిలో భాగమే మన కంద గౌరీ వ్రతం. ఇలా శ్రీ రాంభట్ల వివిధ విషయాలను స్పృశించి రెండు గంటలసేపు ఆంగ్లంలో అనర్గళంగా ప్రసంగించారు. అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధ్యక్షులు డాక్టర్ ప్రమోద్ గణేశ్‌లాల్వే తమ ప్రసంగంలో భారత దేశ చారిత్రాధ్యయనం చాలా విస్తృతమయిందని, వివిధ భాషా సాంఘిక భౌగోళిక విషయాలు తెలిసిన కొద్దీ పై సమస్యలు విడివిడుతాయని అన్నారు. ప్రారంభంలో ప్రాకృత అకాడమీ అధ్యక్షుడు శ్రీ తిరుమల రామచంద్ర శ్రీ రాంభట్లను పరిచయం చేశారు. శ్రీ రాంభట్ల, కళ, కవిత, కార్యదక్షతకు మారుపేరన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం సంస్కృత శాఖ రీడరు, ప్రాకృత అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె. కమల ధన్యవాదాలతో సమావేశం ముగిసింది.

జగ్‌జీవన్ పిలుపు :

ఏప్రిల్ 14న టాంక్‌బండ్ వద్దనున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 89వ అంబేద్కర్ జయంతికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ ప్రసంగంలో హిందూ సమాజంలోని దురాచారాల నిర్మూలనకు హరిజనుల్ని బలహీన వర్గాల వారు సమైక్యంగా పోరాడాలని ఉద్బోధించారు. హిందూ సమాజం అగ్రవర్ణాల గుత్త కాదని ఆయన అన్నారు. హిందూ సమాజంలోని వర్ణ వ్యవస్థ ప్రభావం ముస్లిం, క్రైస్తవ సంఘాలలోను పడి వాటిలోని కులతత్త్వం పుట్టుకు వచ్చిందని ఆయన విమర్శించారు. హరిజనులకు, ఇతర బలహీన వర్గాలకు ఎవరి దయాదాక్షిణ్యాలు అక్కరలేదని, ప్రభుత్వంలోను, పాలక వర్గంలోను సముచిత స్థానం కావాలని ఆయన అన్నారు. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. వెంకటస్వామి, హరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావు, ఉపరి సరిశ్రమలశాఖామంత్రి శ్రీ సి. దాస్ మున్నగువారు డాక్టర్ అంబేద్కర్ సేవలను ప్రశంసించారు.

ఉపశ్రుతి :

ఏమండీ, ఇప్పుడు మీ పార్టీని డాంగే గారు మరొక మారు చీల్చారుగదా! మీరు ఏ చీలిక? అనడిగాను శ్రీ రాంభట్ల కృష్ణమూర్తిని. అయ్యా నేను అజాత శత్రువునుగాను. మిత్ర వర్గం వారైతే తేజస్వినావధీతమస్తు అంటాను, అమిత్ర వర్గమైతే యోస్మాన్ ద్వేష్టి యంచవయంద్విష్మః అంటాను అన్నారు రాంభట్ల.

—తిరుమల రామచంద్ర

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్ధం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.

ఫాలాక్షుని డైరీ

నేరాల రాష్ట్రం!

మన దేశంలో నేరాలుపంజాబులో చాలాఎక్కువట. 1975లో మొత్తం 48,780 నేరాలు జరిగితే, 1979 నాటికి యీ నేరాలు 55,330గా అభివృద్ధి చెందాయట. 1979లో 587 హత్యలు జరిగాయట. అంతే గాక వ్యక్తుల అపహరణలకు సంబంధించిన వో 84 కేసులు నమోదు అయ్యాయట!

వేలం వెర్రి!

1856లో బ్రిటిష్ గయానా విడుదల చేసిన వో పోస్టలు స్టాంపును ఏప్రియల్ ఎనిమిదో తేదీ న్యూయార్కులో వేలంవేస్తే స్టాంపు పిచ్చి ఉన్నవారు వేలం వెర్రిగా పాడితే, వో గొప్పాయనా స్టాంపును 70 లక్షలకు పాడి, గెల్చుకున్నాడట!

నకిలీ హాల టిక్కెట్లు!

'విద్యార్థులారా, విద్యార్థినులారా!! మిమ్మల్ని ఇంటర్మీడియట్ బోర్డు జరిపే పరీక్షలకు హాజరయ్యేలా చేయడమేగాక కోచింగ్ యిచ్చి పాసయ్యేలా కూడా చేస్తాం' అవటాని ఢిల్లీలోని ఒక ప్రయివేటుకాలేజి కొన్ని పేపర్లలో ప్రకటించిందట. దాంతో సుమారు 150 మంది విద్యార్థి, విద్యార్థినులు ఆశతో ఎగబడి, ఫీజులు వగైరాలు కట్టి, హాలు టికెట్లు వగైరా సంపాదించుకుని, మీరట్‌కుసమీపంలోని వో పరీక్షా కేంద్రానికి అమితోత్సాహంతో వెళితే, అక్కడి అధికారులు విద్యార్థుల వద్దనున్న హాలు టిక్కెట్లు నకిలీవి అని కొట్టి పారేశారట. ఈ 150మందినీ మోసగించిన ఆ పురుషోత్తముడు రెండున్నర లక్షల రూపాయల మేరకు సొమ్ము చేసుకుని, అంతర్ధానమైపోయాడట. పోలీసాతన్ని వెతుకుతోందట!

ఫుట్‌బోర్డు ప్రమాదం!

శ్రీకాకుళంలో వో బస్సు క్లీనరు కుర్రాడుఫుట్‌బోర్డుమీద నిలబడి తల బయట పెట్టి వెనక్కు చూస్తుండగా రోడ్డుమీద లాంతరు స్తంభం తగిలి అతని తల [ఏప్రిల్ 8] ఫట్టున రెండు ముక్కలయి, అతనక్కడికక్కడే చనిపోయాడట!

సిలికోసిస్ వ్యాధి!

మన దేశానికి కావలసిన బలపాలు ఇండోర్‌కు చెందిన ముల్తాపూరు అనే చోట తయారు అవుతాయట. బికోటాఅనే వో రకం రాయిని ఒకఎలక్ట్రికల్ రంపంతో కోయడం ద్వారా యీ బలపాలు తయారవుతాయట. ఈ కర్మాగారంలోని నూరు భాగాలలో సుమారు 15వేల మంది పని చేస్తున్నారట. ఏటికి రెండు కోట్ల రూపాయల విలువగల బలపాలు తయారవుతున్నాయట. అయితే యీ బలపాలు తయారు చేసే కార్మికులు సిలికోసిస్ అనే వ్యాధితో చనిపోతున్నారట. ఈ వ్యాధి వస్తే మందులవల్ల మరణాన్ని కాస్త నెట్టవచ్చునుగానీ,రాకుండా చేయలేమని డాక్టర్లంటున్నారట. బికోటా అనే రాయిని ఎలెక్ట్రికల్ రంపంతో కోస్తున్న సమయంలో 68.6 శాతం సిలిన్ డయాక్సైడుతో కూడిన దుమ్ము అతి భయంకరంగావెలువడుతూందనీ, యీ దుమ్ము పీల్చడం ద్వారా పని వారికి సిలికోసిస్ అనే వ్యాధి సోకుతోందనీ, డాక్టర్లు చెపుతున్నారట. గత 25 సంవత్సరాలలో సుమారు రెండు వేల మందయినా యీ వ్యాధి వలన చనిపోయారట!

102 గ్రామాల్లో 89 మంది మరణం!

కరీంనగర్ జిల్లాలో మార్చి 24న ఉదరకోశ వ్యాధి అనే కొత్తరకం [?] వ్యాధి సోకి సుమారు 89 మంది చనిపోయారట. ఈ జిల్లాలోని 102 గ్రామాలలోను గబగబ వైద్య సదుపాయాలు జరిగినందువల్ల చావుల సంఖ్య అదుపులోకి తేగలిగారట. అసలీ వ్యాధి రాకకు కారణం కనుగొన్నారట ఆరోగ్యశాఖ డైరెక్టరుగారు. వేములవాడ దేవాలయంలోని గుండంలో కొన్ని వేలమంది స్నానాలు చేశారనీ, ఆ నీరు కలుషితం అవడం వల్ల యీ రోగం వచ్చిందనీ, 'గుండం' పరిశుభ్రం చేయనందువల్లా, ఆరోగ్య సంబంధమైన ముందుజాగ్రత్తలు ఆ దేవస్థానం చూపనందువల్ల యీ రోగం వచ్చిందట!

జనాభా లెక్కల ఖర్చు!

ఈనాటికి భారతదేశ జనాభా 67 కోట్ల 30 లక్షలున్నదనీ, యిది 1981 నాటికి ఎంచక్కా పెరిగి 68 కోట్లకు నిస్సందేహంగా చేరుతుందనీ మన దేశపు జనాభా లెక్కల శాఖ కమీషనరు పద్మనాభ పోర్టు బ్లయరుతో ప్రసంగిస్తూ అన్నారట. ఈ జనాభా లెక్కల సేకరణలో ఖర్చు సరాసరితలకు 20 పైసలవుతుందని కూడా ఆయన ప్రకటించారట. తలకి 20 పైసలంటే చాలా కాస్టీలు కదా! కాదా!!


అలిమీద అలక—అత్తగారి హత్య!

కేరళకు చెందిన పధిరపాల్ గ్రామంలో వో ముప్పయి అయిదేళ్ళ యువకుడుతన భార్యతో వచ్చిన తగాదాలో అత్తగారి మీద కోపం వచ్చి, ఆ కోపం ఆగ్రహంగానూ, ఆవేశంగానూ మారి, సర్రున ఆమె తలను నరికి, ఆ తలను చేతో పుచ్చుకుని రాజవీధుల వెంట నడిచి వెళ్ళి, నేరుగా పోలీసు స్టేషనులో ఆ తల, తలను నరికిన కత్తి వప్పగించి, పోలీసులకు లొంగిపోయాడట!

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


Nestle
NESCAFE
instant coffee
నవరక్తాని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
NS/CAS-2/78 TEL





అవునండి, మరి డిపీస్ చెయ్యి దగ్గర కొచ్చేసరికి పట్టు జారలేదంటే అందులో ఆశ్చర్యం ఏముంది! ఎందుకంటే, దొరికే అన్ని స్క్వాష్‌లూ, సిరప్‌లకన్న మరెంతో మజా రుచిగల వాటిని తయారు చేస్తారు డిపీస్. లెమన్, ఆరెంజి, మేంగో స్క్వాష్‌లు, లెమన్ బార్లీ వాటర్, లైమ్ కార్డియల్, పైనాపిల్ క్రష్. తాజాదనాన్నిచ్చే రోజ్ సిరప్. ఫ్రాలిక్, పళ్ళ సువాసనగల సిరప్. డిపీస్ తాలూకు మిగతావన్నీను. చెయ్యేసి తీసుకోడానికి వెనకాడనివి.

డిపీస్ అసలైన పళ్ళరుచిగలది–
ఎంతో తాజాగా, రసమొలికేలా